'మైనంపల్లి' భేషరతుగా క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు మంత్రి హరీశ్‌రావుకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని టీఎస్‌హెచ్‌డీసీ చైర్మెన్ చింతా ప్రభాకర్ డిమాండ్ చేశారు. మంత్రిపై మైనంపల్లి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ సంగారెడ్డి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి.. అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావుతో కలిసి చింతా ప్రభాకర్ మాట్లాడారు. రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల్లో సీఎం కేసీఆర్ అభ్యర్థులను ఖరారు చేసిన సందర్భంగా సీఎం కేసీఆర్‌కు శిరస్సు వంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. కాగా మైనంపల్లి హనుమంతరావు మంత్రి హరీశ్‌రావు పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరికాదన్నారు. ఆయనకు పార్టీ, రాజకీయ క్రమశిక్షణ తెలియదని ఎద్దేవా చేశారు. పార్టీ ఎదగడానికి, పార్టీ అభివృద్ధి మంత్రి హరీశ్‌రావు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో హరీశ్‌రావు ఎక్కడ పోటీ చేసినా లక్ష మెజారిటీ సాధిస్తారన్నారు. మైనంపల్లి హన్మంతరావుపై పార్టీ క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మి, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్, సీడీసీ చైర్మెన్ కాసాల బుచ్చిరెడ్డి,



జైపాల్‌రెడ్డి, రాష్ట్రటేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్ మఠం బిక్షపతి, వెంకటేశ్వర్లు, నర్సింలు, శ్రావణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రుక్మిణి పాండురంగ దేవస్థానాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-మునిపల్లి

అంతరంలోని రుక్మిణి పాండురంగ దేవస్థానాన్ని ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సోమవారం దర్శించుకుని పూజలు చేశారు. అంతకముందు మునిపల్లి మండలంలోని బుదేరా చౌరస్తాలోని తాజ్ ధాబా వద్ద ఎమ్మెల్యేకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. బుదేరా నుంచి అంతరం వరకు భారీ ర్యాలీగా తరలి వెళ్లారు. కంకోల్ టోల్ ప్లాజా వద్ద భారీ క్రేన్ సహాయంతో ఎమ్మెల్యేకు పూలమాల వేశారు. అనంతరం కంకోల్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేశారు. అందోల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్‌ను చంటి క్రాంతి కిరణ్‌కే కేటాయించడం పట్ల పార్టీ శ్రేణులు సంబురాలు జరిపారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి బాణసంచా కాల్చి సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అందోలు నిజకవర్గ ప్రజలు ఆశీర్వదించి క్రాంతి కిరణ్‌ను రెండవసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని వారు కోరారు. ఎమ్మెల్యే వెంట చంటి రాహుల్ కిరణ్, పైతర సాయికుమార్, విజయ్ కుమార్, శశి కుమార్, ఆయా గ్రామాల సర్పంచులు కార్యకర్తలు ఉన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థిత్వంపై బీఆర్ఎస్ అధిష్టానం పునరాలోచించాలి


బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు నియోజవర్గం నుంచి ఈసారి ఎమ్మెల్యే అభ్యర్థిత్వం ఎంపికపై బీఆర్ఎస్ అదిష్టానం మరోసారి పునరాలోచించుకోవాలని నీలం మధు ముదిరాజ్ అన్నారు. పార్టీకి నిరతరం కృషిచేస్తున్న తనకు అవకాశం కల్పించకపోవడంతో సోమవారం సాయంత్రం మండలంలోని చిట్కుల్‌లో అనుచరులు, కార్యకర్తలు, అభిమానులతో భవిష్యత్ కార్యచరణ సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.. రాష్ట్రంలో 60 లక్షల మంది ముదిరాజ్‌లు ఉండగా ఒక్కసీటు కేటాయించకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అదిష్టానం పునరాలోచించుకునేందుకు మరో రెండు రోజులు వేచి చూద్దామన్నారు. అనంతరం భవిష్యత్ కార్యాచరణ రూపొందిద్దామన్నారు. నియోజకవర్గ ప్రజలు, అనుచరులు, ఎస్ఎంఆర్ యువసేన కార్యకర్తలు ఆవేశపడవద్దని తెలిపారు. అదిష్టానం నుంచి పూర్తిస్థాయిలో స్పష్టత తీసుకున్నాకే ఏం చేయాలనేది ఆలోచిద్దామని తెలిపారు. స్వతంత్రంగా పోటీచేద్దామా, లేక ఏ పార్టీతోనైనా కలిసి వెళదామా అనేది భవిష్యత్తు కార్యచరణ రూపొందించుకుందామన్నారు. ఈ సమావేశానికి పటాన్‌చెరు నియోజకవర్గంనుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు అభిమానులు తరలివచ్చారు.

పరిశ్రమల్లో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి



నవతెలంగాణ-కంది

మండలంలో ఉన్న ప్రతి పరిశ్రమలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, కనీస వేతనం రూ.26 వేల ఇవ్వాలని, 12 గంటల పనిని 8గంటలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం నిర్వహించిన సీపీఐ(ఎం) ముఖ్యకార్యకర్తల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి జి.జయరాజు మాట్లాడుతూ.. కొత్త పరిశ్రమలు వచ్చినా.. స్థానికులకు ఉద్యోగ అవకాశాలు దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులతో 12 గంటలు వెట్టి చాకిరీ చేయిస్తు న్నారని ఆరో పించారు. 8 గంటల పని విధానమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మంచినీటి సౌకర్యాలు కూడా కల్పించకుండా.. అవసరమైతే ఓవర్ టైం పేరుతో 20 గంటల పనిని చేయిస్తున్నారన్నారు. అయినప్పటికీ వారికి కనీస వేత నాలు ఇవ్వట్లేదన్నారు. కాబట్టి కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్, బోనస్, షూస్ లాంటి సౌకర్యాలు కల్పించకుండా పరిశ్ర మలను నడుపుతున్న యాజమాన్యంపై కార్మిక శాఖ అధికా రులు చర్యలు తీసుకుని యాజమాన్యాన్ని సక్రమమైన దారి లో పెట్టాలన్నారు. వెంటనే స్థానికులకు ఉద్యోగ అవకా శాలు కల్పించే విధంగా కార్మిక శాఖ అధికారులు చొరవ చూ పాల ని, లేనియెడల స్థానికులతో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడ తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నర్సిములు, మండల కార్యదర్శి శ్రీనివాస్, మండల నాయకులు చెన్నయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అంధకారంలో కొండాపూర్ ప్రభుత్వాస్పత్రి



పనిచేయని సోలార్..

నవతెలంగాణ-కొండాపూర్

కొండాపూర్ పిహెచ్‌సి అంధకారంలో కొట్టుమిట్టాడుతున్నది. అనారోగ్యంతో ఆసుపత్రికి వస్తున్న వారికి కనీస సౌకర్యాలు లేమి.. తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నది. ఆసుపత్రిలో విద్యుత్ సరిగ్గా లేకపోవడంతో బాలింతలు, శిశువులు, గర్భిణులు చీకట్లో భయాందోళనకు గురవుతున్నారు. కాన్పు అనంతరం శిశువును, బాలిం తను సుమారు 5,6 రోజులపాటు ఆసుపత్రిలోనే ఉంచుతారు. అయితే ఆసుప త్రిలో విద్యుత్ సరిగ్గా లేక అంధకారం నెలకొనడంతో.. వారు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. శిశువులకు దోమలు కుడుతుండడం.. ఎమైనా ఎమర్జెన్సీ ఉంటే చీకట్లో ఏం చేయాలో కూడా తెలియట్లేదని బాధితులు వాపోతున్నారు. బాలింత వెంట వచ్చిన వారు చీకట్లో నానా అవస్థలు పడుతున్నారు. మొబైల్ టార్చ్ వెలు గుల మధ్య బిక్కు బిక్కుమంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని కాలం గడుపు తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

టిప్పర్ ఢీకొని కార్మికుడు మృతి

నవతెలంగాణ-పటాన్‌చెరు

టిప్పర్ ఢీకొని కార్మికుడు మృతి చెందిన ఘటన పటాన్చెరువు పోలీస్ స్టేషన్ పరిధిలోని లగ్దారం శివారులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని లగ్దారం గ్రామానికి చెందిన రామ్‌రెడ్డి(41) ఇస్నాపూర్ శివారులో గల పెన్నార్ పరిశ్రమలో వర్కర్‌గా పని చేస్తున్నాడు. కాగా సోమవారం ఉదయం ఐదున్నర గంటల సమయంలో ఫస్ట్ షిఫ్ట్‌కు బైకుపై బయలుదేరాడు. తార గ్రీన్ ఫ్లోర్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ వద్దకు రాగా వెనకాల నుంచి టిప్పర్ వేగంగా వచ్చి ఢీకొట్టింది. టిప్పర్ వెనుక టైర్లు అతని పైనుంచి పోవటంతో తల పగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పటాన్చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి సోదరుడు శ్రీనివాస్‌రెడ్డి ఫిర్యాదు మేరకు ఎస్సై నాగలక్ష్మి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వైద్య చికిత్స కోసం ఆర్థిక సాయం



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీలోని బీసీ కాలనీకి చెందిన గోపాల్ లివర్ సమస్యతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న బొల్లారం ఎస్ఎంఆర్ యువసేన సభ్యులు పటాన్చెరువు నియోజవర్గం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు. అందుకుగాను బాధిత కుటుంబ సభ్యులు నీలం మధుకు కృతజ్ఞతుల తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపాల్టీ ఎస్ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి



నవతెలంగాణ-కంది

ఎన్‌పీఎస్‌ను రద్దు చేయాలని.. ఓల్డ్ పెన్షన్ స్కీం పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ప్రతినెలా 21న నిరసనలు చేపట్టాలని ఎన్‌జెసిఏ, జెఎఫ్ఆర్ఓపిఎస్ నిర్ణయించింది. అందులో భాగంగా సోమవారం ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ మెదక్ ఫౌండ్రి గేట్ వద్ద నిరసన చేపట్టారు. ఈ నిరసనలో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ మెదక్‌లోని అన్ని యూనియన్లు, అసోసియేషన్లు జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నికల యుద్ధానికి..
గులాబీ దళం సిద్ధం

- 10 మంది అభ్యర్థుల ప్రకటన
- 8 మంది సిటింగ్ ఎమ్మెల్యేలకు ఛాన్స్
- నర్సాపూర్ పెండింగ్.. మెదక్‌లో అసమ్మతి గళం
- దుబ్బాకలో ఎంపీ 'కొత్త'.. సంగారెడ్డిలో 'చింతా'
- గజ్వేల్‌లో కేసీఆర్.. సిద్దిపేటలో హరీశ్‌రావు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

రాబోయే అసెంబ్లీ ఎన్నికల యుద్ధానికి గులాబీ దళం సిద్ధమైంది. సీఎం కేసీఆర్ 115 మంది బీఆర్ఎస్ అభ్యర్థుల్ని ప్రకటించి సమరానికి సైరన్ ఊదారు. అనేక లీకేజీలు, ఊహాగానాలెన్ని జరిగినా గులాబీ బాస్ మైండ్‌లో ఏముందో ఎవరికీ అంతుచిక్కదనదానికి తొలి జాబితానే ఉదరహరణగా చెప్పొచ్చు. సిట్టింగ్ ఎమ్మెల్యేలందరికీ టికెట్ ప్రకటించి ప్రత్యర్థి పార్టీలకు సవాల్ విసిరారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పది మంది అభ్యర్థులను ప్రకటించడంతో బీఆర్ఎస్ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు. నర్సాపూర్ మాత్రమే పెండింగ్‌లో పెట్టారు. కేసీఆర్, హరీశ్‌రావులిద్దరూ సిద్దిపేట జిల్లా నుంచి పోటీ చేస్తుండడంతో వార్ వన్‌సైడ్ చేయాలని చూస్తున్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థులు వీరే..

గజ్వేల్ నుంచి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు



కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గజ్వేల్ నుంచి పోటీ చేయనున్నారు. 1954 ఫిబ్రవరి 17న జన్మించారు. చింత మడకకు చెందిన కేసీఆర్ సిద్ధిపేట డిగ్రీ కళాశాలలో చదివారు. ఉస్మానియాలో ఎంఎ చేశారు. 1982లో ఎన్టీ రామారా వుపై ఉన్న అభిమానంతో కాంగ్రెస్‌కు రాజీనామా చేసి టీడీపీలో చేరారు. 1983 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపో యారు. 1985లో ఎమ్మెల్యేగా గెలిచారు. 1989, 1994, 2001 ఎన్నికల్లో గెలిచారు. 1987-88 వరకు మంత్రి వర్గంలో పనిచేశారు. 1992-93లో పబ్లిక్ టేకింగ్ చైర్మెన్‌గా పనిచేశారు. 1997-98లో రవాణా శాఖ మంత్రిగా ఉన్నారు. 1999-2001లో ఉమ్మడి రాష్ట్రంలో డిప్యూటీ స్పీకర్‌గా పనిచేశారు. 2001లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమం ప్రారంభించారు. 2001 ఏప్రిల్ 27 టీఆర్ఎస్‌ను స్థాపించారు. దేశమంతటా తిరిగి తెలంగాణకు మద్దతు కూడగట్టారు. అనేక ఉపఎన్నికల్లో గెలుపొందారు. 2004లో ఎంపీగా గెలిచి కేంద్ర మంత్రిగా పనిచేశారు. కరీంనగర్, మహబూబ్‌నగర్ ఎంపీగా గెలిచారు. గజ్వేల్ నుంచి 2014, 2018 ఎన్నికల్లో గెలిచి సీఎంగా కొనసాగుతున్నారు.

సిద్దిపేటలో హరీశ్‌రావుకు తిరుగులేదు



తన్నీరు హరీశ్‌రావు సిద్దిపేట జిల్లా చింతమడకలో 1972 జూన్ 3న జన్మించారు. 1995లో కాకతీయ విశ్వ విద్యాలయంలో బీఏ పట్టా పొందారు. 2001 ఏప్రిల్ 27న టీఆర్ఎస్లఓ చేరారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ టీమ్‌లో కీలక వ్యక్తిగా పనిచేశారు. తెలంగాణ ఉద్యమాల కోసం సిద్ది పేట నియోజకవర్గం నుంచి కేసీఆర్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన తర్వాత తొలిసారిగా 2005లో ఎమ్మెల్యేగా గెలిచారు. ఉమ్మడి రాష్ట్రంలో యువజన సర్వీసుల మంత్రిగా పనిచేశారు. 2008 ఉప ఎన్నికల్లో 2009 ఎన్నికల్లో మళ్లీ గెలిచారు. 2014లో తెలంగాణ ఏర్పడ్డాక సిద్దిపేట నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. రాష్ట్ర భారీ నీటి పారుదల, మార్కెటింగ్ శాఖల మంత్రిగా కాళేశ్వరం, మిషన్ కాకతీయ, ఇతర ప్రాజెక్టుల్ని శరవేఘంగా నిర్మించారు. 2018లో మళ్లీ గెలిచారు. ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నారు. ట్రబుల్ సూటర్‌గా పేరుగాంచారు.

మెదక్ ఆడపడుచు పద్మాదేవేందర్‌రెడ్డి



మెదక్ నుంచి పద్మాదేవేందర్‌రెడ్డి మళ్లీ పోటీ చేయనున్నారు. ఆమె 1969 జనవరి 6న కరీంనగర్ జిల్లా నామాపూర్‌లో జన్మించారు. రామాయంపేట మండలంలో స్థిరపడ్డారు. బీఎ, ఎల్ఎల్‌బి చదివిన ఆమె 1998 నుంచి 2001 వరకు హైకోర్టు న్యాయవాదిగా పనిచేశారు. అనంతరం 2001లో టీఆర్ఎస్‌లో చేరారు. 2001లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో రామాయంపేట జెడ్పీటీసీగా గెలిచారు. తర్వాత రామాయంపేట ఎమ్మెల్యేగా టీఆర్ఎస్ నుంచి 2004లో గెలిచారు. 2008లో స్వరాష్ట్రం కోసం ఎమ్మెల్యేగా రాజీనామా చేశారు. 2009 ఎన్నికల్లో ఓడిపోయారు. స్వరాష్ట్రం ఏర్పడ్డాక 2014 ఎన్నికల్లో మెదక్ నుంచి గెలిచారు. డిప్యూటీ స్పీకర్‌గా పనిచేశారు. 2018లోనూ ఎమ్మెల్యేగా గెలిచారు.

దుబ్బాక అసెంబ్లీ బరిలో కొత్త ప్రభాకర్‌రెడ్డి



దుబ్బాక నుంచి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి తొలిసారి అసెంబ్లీ బరిలో దిగనున్నారు. రెండు సార్లు మెదక్ ఎంపీగా గెలిచిన ఆయన వచ్చే ఎన్నికల్లో దుబ్బాక నుంచి అసెంబ్లీకి పోటీ చేయనున్నారు. 1966లో జూన్ 6న జన్మించిన ప్రభాకర్‌రెడ్డి ప్రముఖ పారిశ్రామికవేత్తగా పేరుగాంచారు. తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పనిచేశారు. కేసీఆర్ ట్రస్ట్ ద్వారా సేవా, సంక్షేమ పథకాలను ప్రారంభించారు. 2014లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ నుంచి టీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. 2018 ఎన్నికల్లోనూ రెండోసారి ఎంపీగా గెలిచారు. ఆయన ఎమ్మెల్యేగా పోటీ చేయాలన్న ఆసక్తితో ఏడాది నుంచి ఆయన దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు.

హుస్నాబాద్ ఒడిదల సతీశ్‌కుమార్ హ్యాట్రిక్



హుస్నాబాద్ నియోజవకర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఒడిదల సతీష్‌కుమార్ తిరిగి పోటీ చేయను న్నారు. 1965 సెప్టెంబర్‌లో జన్మించారు. కెప్టెన్ లక్ష్మీకాంత రావు కుమారుడైన సతీష్‌కుమార్ ఇం జనీరింగ్ చదివారు. 1995లో సింగాపురం గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2001లో టీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పనిచేశారు. 2002లో హుజురాబాద్ టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులుగా పనిచేశారు. 2005లో తుమ్మలపల్లి సింగిల్ విండో చైర్మన్‌గా, 2006ల, 2011లో వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్‌గా పనిచేశారు. 2014లో హుస్నాబాద్ ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. 2018లోనూ ఎమ్మెల్యేగా గెలిచారు.

జహీరాబాద్‌లో రెండోసారి మాణిక్యరావు..



జహీరాబాద్ నుంచి మాణిక్యరావు తిరిగి పోటీ చేయ నున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న ఆయనను బీఆర్ఎస్ అభ్యర్థిగా కేసీఆర్ ప్రకటించారు. ఘరాసంగంకు చెందిన మాణిక్యరావు 1953 జులై 9న జన్మించారు. 1977లో మాసబ్‌ట్యాంక్ పాలిటెక్నిక్ కళాశాలలో ఆటోమొబైల్ ఇంజనీరింగ్‌లో డిప్లమా చేశారు. ఆర్‌టీఓగా ఉద్యోగం చేసి పదవి విరమణ పొందారు. 2014 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా జహీరాబాద్ నుంచి పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గీతారెడ్డి చేతిలో 874 ఓట్ల తేడాతో ఓడిపోయారు. తిరిగి 2018లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన ఆయన కాంగ్రెస్ అభ్యర్థిపై గెలిపొందారు. రెండో సారి అసెంబ్లీలో అడుగు పెట్టేందుకు సిద్ధమయ్యారు.

ఆశావాహుల పరిస్థితి ఏమిటీ..?

మెదక్ టికెట్ పద్మాదేవేందర్‌రెడ్డికివ్వడంతో మైనంపల్లి హనుమంతరావు తిరుగుబాటు చేశారు. మంత్రి హరీశ్‌రావుపై తీవ్ర విమర్శలు చేశారు. హనుమంతరావు విమర్శలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తిప్పికొట్టారు. మైనంపల్లి తండ్రి కొడుకులిద్దరూ బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరనున్నారు. పటాన్‌చెరులో నీలం మధు టికెట్ కోసం తీవ్ర ప్రయత్నం చేశారు. ఆయన కూడా తన అనుచరులతో సమాలోచనలు చేస్తున్నారు. రెండు రోజుల్లో నిర్ణయాన్ని మార్చుకోకపోతే తన నిర్ణయమేంటో ప్రకటిస్తానన్నారు. ఆయన రెబల్‌గా పోటీ చేసే అవకాశముంది. సంగారెడ్డిలోనూ పట్నం మాణిక్యం, పులిమామిడి రాజు, ఆత్మకూర్ నగేష్, డాక్టర్ శ్రీహరి టికెట్ ఆశించి భంగపడ్డారు. వీరంతా చింతకు సహకరిస్తారా లేదో చూడాలి. జహీరాబాద్‌లో ఇటీవల పార్టీలో చేరిన నరోత్తం, ఢిల్లీ వసంత్, ఎర్రోళ్ల శ్రీనివాస్ కూడా టికెట్ కోసం ప్రయత్నిం చారు. సిటింగ్‌కే అవకాశం ఇవ్వడంతో ముగ్గురు కూడా అసంతృప్తిగానే ఉన్నారు. అందోల్‌లో టికెట్ కోసం ఓ ప్రభు త్వ అధికారి వైద్యనాథ్, జెడ్పీటీసీ రమేష్ ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. నారాయణఖేడ్‌లోనూ పెద్ద శంకరంపేట జెడ్పీటీసీ శ్రీనివాస్ గౌడ్ టికెట్ ఆశించారు. నర్సాపూర్‌లో శివంపేట జెడ్పీటీసీ టికెట్ కోసం పట్టుపడుతున్నారు. సునీతాలక్ష్మారెడ్డి, మదన్‌రెడ్డిలో ఎవరికిచ్చినా మరో ఇద్దరు అసంతృప్తికి గురికాకతప్పదు. దుబ్బాకలోనూ సోలిపేట రామలింగారెడ్డి కుటుంబం టికెట్ ఆశించినా రాలేదు.

కోలాహలంగా మద్యం దుకాణాల లాటరీ





నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లాలో 93 మద్యం దుకాణాల కోసం లాటరీని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ స్వయంగా తీసి దుకాణాలు దక్కించుకున్న వారిని సోమవారం ప్రకటించారు. పట్టణంలోని విపంచి కళానిలయం వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు మద్యం దుకాణాల కోసం టెండర్లు వేసిన వారితో ఆ ప్రాంతమంతా కోలాహలంగా మారింది. ఎలాంటి ఇబ్బందులు జరగకుండా పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు. లాటరీ తీసే ప్రాంతానికి కేవలం టెండర్ వేసిన వారిని మాత్రమే లోపలికి అనుమతించారు. ఒక దుకాణానికి ఎంతమంది టెండర్లు వేశారు.. అన్ని నెంబర్లు గల టోకెన్లను టెండర్లు వేసిన వారికి చూపించి, కాళీ స్టీలు డబ్బాలో వాటిని వేసి అందులోనుండి లాటరీ పద్ధతిలో ఒకరిని ఎన్నుకొని యాజమానిని ప్రకటించారు. లాటరీ విధానాన్ని వీడియో, ఫోటోగ్రఫీలు తీశారు. మీడియాను కూడా మొదటి ఒక దుకాణం లాటరీ కి మాత్రమే అనువ తించి అనంతరం పంపించి వేశారు. లాటరీలో దుకాణం దక్కించుకున్న వారు సంతోషాలు జరుపుకోగా, వెళ్లని వారు నిరాశతో వేను తిరిగారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మెదక్ కలెక్టర్ ఆధ్వర్యంలో మద్యం లైసెన్స్ డ్రా..

నవతెలంగాణ-హవేలీఘనపూర్

నూతన మద్యం పాలసీ 2023-2025 సంవత్సరాల కాలపరిమితితో కూడిన లైసెన్సుల జారీ కోసం సోమవారం జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వరా గార్డెన్‌లో లాటరీ పద్ధతిలో మద్యం దుకాణాల కేటాయింపునకు లక్కీ డ్రా నిర్వ హించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా సమక్షంలో కట్టుది ట్టమైన ఏర్పాట్ల నడుమ ఎలాంటి అవాంతరాలకు తావులే కుండా సాఫీగా ఈ ప్రక్రియ కొనసాగింది. నూతన ఎక్సయిజ్ పాలసీ నియమ, నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటు పాట్లకు తావులేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 49 మద్యం షాపులకు గాను మొత్తం 1905 దరఖాస్తులు దాఖలయ్యాయి. అందులో 307 మహిళలు దరఖాస్తు చేశారు. ఒక్కో షాపు వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన వారిని వేదిక పైకి ఆహ్వానిస్తూ, వారి సమక్షంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేశారు. లక్కీ డ్రా కోసం వినియోగించిన టోకెన్‌లను అందరికీ చూపిస్తూ, పారదర్శకంగా డ్రా నిర్వహించారు. లక్కీ డ్రా ప్రక్రియ ముగిసే వరకు ఫొటో, వీడియో చిత్రీకరణ జరిపించారు. లక్కీ డ్రాలో వైన్‌షాపులు కేటాయించబడిన వారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణ 1/6 వంతు కట్టిన వారికి కన్ఫర్మేషన్ లెటర్లు వెంటనే అందజేశారు. నేడు 1/6 వంతు డబ్బులు కట్టిన వారికి కన్‌ఫర్మేషన్ లెటర్లు అందజేస్తామన్నారు. నిర్ణీత రుసుం చెల్లించేందుకు వీలుగా ఆడిటోరియం వేదిక వద్దనే అవసరమైన ఏర్పాట్లు కల్పించారు. ఎక్సైజ్ సూపరిం టెండెంట్ రజాక్, ఆబ్కారీ అధికారులు పాల్గొన్నారు.



నిద్ర నుంచి లేవట్లేదని..
చిన్నారులపై వేడినీళ్లు పోసిన తల్లి

నవతెలంగాణ-వెల్దుర్తి

తన సొంత బిడ్డలపై ఓ కసాయి తల్లి కర్కశంగా వ్యవహరించింది. నిద్ర నుంచి లేవడం లేదనే కోపంతో చిన్నారుల ఒంటిపై వేడి నీళ్లు పోసింది. ఈ ఘటన మండలంలోని ఎలుకపల్లి గ్రామంలో సోమవారం జరిగింది. గ్రామానికి చెందిన సంతోష తన ఇద్దరు కూతుర్లు రితిక, శ్రీ నిత్య పడుకొని ఉండగా.. తొందరగా లేవాలని చెప్పినప్పటికీ వారు లేవలేదు. దీంతో కోపోద్రికురాలైన తల్లి క్షణికావేశంతో వేడి నీళ్లను పిల్లలపై పోసింది. దీంతో పిల్లలు తీవ్రంగా గాయపడ్డారు. కుటుంబ సభ్యులు ఆ చిన్నారులను హుటా హుటిన మెదక్ పిల్లల ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా అందులో ఒక పాప పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు.

పర్యావరణ కథల పోటీలో అనిశెట్టి సతీష్ కుమార్‌కు బహుమతి



నవతెలంగాణ-సిద్దిపేట

మన చుట్టూ వున్న పర్యావరణాన్ని అమితంగా ప్రేమించే పిల్లలను పర్యావరణానికి దగ్గర చేయాలనే సదు ద్దేశంతో హైదరాబాద్‌కు చెందిన చిల్డ్రన్ ఎడ్యుకేషనల్ అకా డమీ చైర్మన్ మణికొండ వేదకుమార్ ఆధ్వర్యంలో 'బాల చెలిమి' పిల్లల వికాస పత్రిక వారు నిర్వహించిన పర్యావ రణ కథల పోటీలు-2023 వందల సంఖ్యలో రచయితల నుండి కథలు వచ్చాయి. అందులో నగదు బహుమతి పుర స్కారానికి సిద్దిపేటకు చెందిన రచయిత అనిశెట్టి సతీష్ కుమార్ రాసిన కథ 'ప్లాస్టిక్ శత్రువు-మన మిత్రువు' ఎంపి కయ్యింది. సతీష్ కుమార్ రాసిన కథ బహుమతికి ఎంపిక కావడం పట్ల సిద్దిపేట కవులు ఉండ్రాళ్ళ రాజేశం, బస్వ రాజ్ కుమార్, కోణం పరశరాములు, బైతి దుర్గయ్య, పెందో ట వెంకటేశ్వర్లు తదితరులు అభినందనలు తెలిపారు.

వట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో రేపు ప్రజా దర్బార్

నవతెలంగాణ-వట్‌పల్లి

మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో ఈనెల 23న ఉదయం 10 గంటలకు జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ రెండో విడత సామాజిక తనిఖీ బృందం.. 01.011.21 నుండి 31.03.23 వరకు కూలీలు చేపట్టిన పనులను గ్రామీణ అభివృద్ధి డిఆర్డిఏ ఆధ్వర్యంలో సవివరంగా ప్రజా దర్బార్ నిర్వహించనున్నట్టు ఎంపీడీవో జగదీశ్వర్ ఒక ప్రకటనలు తెలిపారు. మండలంలోని 21 గ్రామపంచాయతీల్లో ఉపాధి హామీలో జరిగిన జరిగిన పనులపై తనిఖీలు చేపట్టారు. ఈనెల 23న తనిఖీల నివేదికను ప్రజాధర్బర్ లో సమర్పిస్తారన్నారు.

రూ.5177 కోట్ల పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్
వెంటనే విడుదల చేయాలి

- ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలి
- సంక్షేమ గురుకులాల హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి
- కలెక్టరేట్‌ల వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా





నవతెలంగాణ-సంగారెడ్డి, సిద్దిపేట కలెక్టరేట్

రూ.5177కోట్ల పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని, సంక్షేమ గురుకులాల హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం సంగారెడ్డిలోని టీటీడీ కళ్యాణ మండపం నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ చేపట్టి.. కలెక్టరేట్ వద్ద రెండు గంటల పాటు ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్‌లో వినతి పత్రం అందజేశారు. అలాగే సిద్దిపేటలోనూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంగారెడ్డిలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎర్రోళ్ల మహేష్, నల్లవల్లి రమేష్‌లు, సిద్దిపేటలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రెడ్డమైన అరవింద్, దాసరి ప్రశాంత్‌లు మాటాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత మూడేండ్లుగా రూ.5177 కోట్ల విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్‌లో ఉన్నాయని.. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పై చదువులకు వెళ్లాలని సర్టిఫికెట్లు కోసం వెళ్తే.. ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని యాజమాన్యాలు చెబుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే బకాయిలను విడుదల చేయాలని కోరారు. పాఠశాల, కళాశాల విద్యార్థులకు యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, గురుకులా లకు హాస్టల్ కేజీబీవీల విద్యార్థులకు నోట్ పుస్తకాలు సరిపడా రాలేవన్నారు. వెంటనే ఆ సమస్యలు పరిష్కరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజనం బిల్లులను విడుదల చేయాలన్నారు. మన ఊరు-మన బస్తి మనబడి పథకాన్ని అన్ని పాఠశాలకు వర్తింప జేయాలన్నారు. ఇంటర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలన్నారు. హాస్టల్‌లకు పెండింగ్ మెస్, కాస్మోటిక్ ఛార్జీల బిల్లులను విడుదల చేయాలని.. కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలన్నారు. అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలు, కేజీబీవీల కళాశాలలకు వసతి గృహాలు, సొంత భవనాలు నిర్మించాలన్నారు. నారాయణఖేడ్‌లో పీజీ కళాశాల, మహిళా జూనియర్ డిగ్రీ కళాశాల, ఐటిఐ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. కల్హేర్ మండలంలో జూనియర్ కళాశాల శిథిలావస్థకు చేరుకుని.. అసాంఘీక కార్యక్రమాలకు అడ్డాగా మారిందన్నారు. అది ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి ఉన్నదని.. వెంటనే నూతన భవనాన్ని నిర్మించాలన్నారు. ఝరా సం ఘంలో ప్రభుత్వ పాఠశాల కూలిపోయే పరిస్థితిలో ఉన్నదని.. అక్కడ కూడా నూతన భవనాన్ని నిర్మించాలన్నారు. విద్యా రంగానికి బడ్జెట్‌లో 30శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో తొలగించిన స్కావె ంజర్‌లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలో ఖాళీగా ఉన్న టీచర్, లెక్చరర్, వర్కర్, ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కరించని యెడల ప్రగతి భవన్ ముట్టడి స్తామని హెచ్చరించారు. కార్యక్రమాల్లో సంగారెడ్డిలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సతీష్, సహాయ కార్యదర్శిలు రజినీకాంత్, రాజేష్, గర్ల్స్ కన్వీనర్ సాక్షి, శ్రీను, దీన,బల్ రాజ్, శ్రీకాంత్, సిద్దిపేటలో జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్, సహాయ కార్యదర్శి నాచారం శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు నరేష్, ప్రవీణ్, ప్రశాంత్, విజయ్, అంజి, నాయకురాలు అఖిల, అంజలి, మౌనిక, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం హామీల అమలుకు సంఘటిత పోరాడాలి

- సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి.ప్రకాష్‌రావు పిలుపు

నవతెలంగాణ-సదాశివపేట

ఎన్నికల కంటే ముందు కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు కోసం సంఘటిత పోరాడేందుకు అందరూ సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి. ప్రకాష్‌రావు పిలుపునిచ్చారు. సోమవారం జరిగిన సిద్దాపూర్ కాలనీ పూరిగుడిసెల రివ్యూ మీటింగ్‌కు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల కంటే ముందు కేసీఆర్ ఈ రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీలు ఇచ్చారన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం గూడు లేని వాళ్లకు డబల్ బెడ్ రూములు నిర్మించి ఇస్తామని ప్రకటించినట్టు గుర్తు చేశారు. కానీ ఇందులో ఏ ఒక్క హామీ కూడా సంపూర్ణంగా నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. సదాశివపేటలో కొంత మంది బీఆర్ఎస్ నాయకుల కనుసన్నుల్లో నడిచే వారికే



డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరయ్యాయన్నారు. మళ్లీ డిసెంబర్ నెలలో ఎన్నికలు రాబోతున్నాయని.. కనుక రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసే అవకాశం మరోసారి ప్రజలకు ఏర్పడిందన్నారు. ఈ అవకాశాన్ని ఎవరు కూడా జార విడుచుకోవద్దన్నారు. కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని దళిత, బీసీ, మైనార్టీ బంధు, గృహలక్ష్మి లాంటి కొత్త పథకాల ఆశ చూపిస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ మాయమాటలకు మరోసారి మోసపోవద్దని ప్రజలకు హితువు పలికారు. ఆయనతోపాటు బీకేఎంయూ జిల్లా కార్యదర్శి ఎం తాజుద్దీన్, సీపీఐ పట్టణ కార్యదర్శి వినోద, తదితరులు పాల్గొన్నారు.

మెదక్ జిల్లాలో పీసీ, ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు సీఎం హామీ ఇవ్వాలి

- మెదక్‌ని చార్మినార్ జోన్ లో కలపాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్

నవతెలంగాణ-మెదక్‌టౌన్

మెదక్ జిల్లాలో పై చదువులకు విద్యా సంస్థలు లేక యువకులు, విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఉన్నదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో మెదక్ పట్టణం రాందాస్ చౌరస్తాలో కళాశాల విద్యార్థులతో 'చదువుతూ పోరాడు చదువు కై పోరాడు' అనే నినాదంతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంతోష్ హాజరై మాట్లాడుతూ.. 23న మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రారంభోత్సవానికి వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి కేసిఆర్‌కు ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మెదక్ జిల్లా విద్యాసంస్థల పరిస్థితి గురించి తెలియజేయాలన్నారు. మెదక్ జిల్లాలో 21 మండలాలకు ఇద్దరు ఎంఈఓలు ఉండడంతో విద్యా వ్యవస్థ పూర్తిగా వెనుక పడుతున్నదన్నారు. జిల్లాలో కస్తూర్బా, రెసిడెన్షియల్, సంక్షేమ హాస్టళ్ల సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. హాస్టల్ విద్యార్థులకు పౌష్టికాహారం అందడం లేదని హాస్టల్ వార్డెన్లు ఇష్టనుసారంగా వ్యవహరిస్తున్నారన్నారు. జిల్లా కేంద్రంలో గర్ల్స్ జూనియర్ కళాశాల సమస్యా పరిష్కారం చేయాలని పిజి, ఇంజనీ రింగ్, మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసే విధంగా చూడాలని లేని పక్షంలో మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ జిల్లా ఉపాధ్యక్షుడు జగన్ సహాయ కార్యదర్శి అజయ్ జిల్లా కమిటీ సభ్యులు బాను, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తను పరామర్శించిన చింతా ప్రభాకర్



నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని ఎల్లారం గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ యశ్వంత్‌రావు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెల్సుకున్న రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ ఎల్లారం గ్రామంలోని యశ్వంత్‌రావు ఇంటికెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిలు బాగోగుల గురించి అడిగి తెలుసుకు న్నారు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని.. ఏ ఇబ్బంది ఉన్నా తనకు చెప్పాలని ఆయనకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రైతుబంధు అధ్యక్షులు పట్లోళ్ల అమరేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడిల సుదీర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అరిఫొద్దీన్, స్థానిక సర్పంచ్ మాణిక్యం, ఉప సర్పంచ్ హరీష్, మండల పార్టీ ఎన్నికల అధ్యక్షులు బేగరి సుధాకర్,, సర్పంచులు కుందన రాజు, శ్రీనివాస్, సలావొద్దీన్, శ్రీహరి, శ్రీనివాస్, అశోక్, మాజీ ఎంపిటిసి కుమార్, నాయకులు శంకర్, చోటి మియా, నాయకులు నాయకులు పాల్గొన్నారు.

గీతం అధ్యాపకుడు అట్ల శ్రీధర్‌కు డాక్టరేట్



నవతెలంగాణ-పటాన్‌చెరు

అల్యూమినియం/గ్రాఫైట్ లోహ మిశ్రమాల సంశ్లేషణ- సూక్ష్మ నిర్మాణం- యాంత్రిక లక్షణాలు, వాటి ప్రవర్తన అనే అంశంపై సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించిన హై దరాబాద్, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ అట్ల శ్రీధర్‌ను డాక్టరేట్ వరించింది. హైదరాబాద్ (సుల్తాన్పూర్)లోని జేఎన్టీయూహెచ్ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.ప్రసన్న లక్ష్మి ఈ పరిశోధనను పర్యవేక్షించినట్టు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. శ్రీధర్ సమర్పించిన సిద్ధాంత వ్యాసం హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక జేఎన్టీయూ విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్డీ పట్టా సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీఎస్ రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వి.ఆర్.శాస్త్రి, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ పి.శ్రీనివాస్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందించారు.



మొక్కలు నాటిన జడ్పీ సీఈవో ఎల్లయ్య

నవతెలంగాణ-సంగారెడ్డి

డీసీబీ బ్యాంక్ తరపున సంగారెడ్డి శాఖ సంకల్ప తరువు ఫౌండేషన్ సహకారంతో శ్రీ వైకుంఠపురం ఆలయంలో డీసీబీ బ్యాంక్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెడ్పీ సీఈఓ ఎల్లయ్య హాజరయ్యారు. వైకుంటపురం ప్రధాన అర్చకుడు వరదాచార్యులు స్వామి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు, శ్రావణ్ రెడ్డితో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీసీబీ బ్యాంక్ రీజినల్ హెడ్ డి.లక్ష్మీనారాయణ, కృష్ణ మోహన్, ప్రభుత్వ బిజినెస్ హెడ్, విజయ్ సారథి, క్లస్టర్ హెడ్, శివ, బ్రాంచ్ హెడ్ రామకృష్ణ, సంకల్పతరు ఎన్జీవో రాష్ట్ర కన్వేయర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



రుద్రారంలో ఘనంగా బోనాల పండుగ

నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు మండలంలోని రుద్రారం గ్రామంలో ఆదివారం రాత్రి ఆషాడ మాసం బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తొట్టెల ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్ గౌడ్, ఎంపీటీసీ నరేందర్ రెడ్డి, హరిప్రసాద్ రెడ్డి, రాష్ట్ర ఎస్‌సి సెల్ కన్వీనర్ నరసింహ, నాయకులు రాధా క్రిష్ణ హరి పంతులు, నందీశ్వర్, నారాయణ, ప్రభు, లక్ష్మారెడ్డి, రాజిరెడ్డి, అశోక్, గోపాల క్రిష్ణ, సందీప్, వెంకట్ గౌడ్, యాదగిరి, రుక్మారెడ్డి, ప్రహ్లాద రెడ్డి, సమీర్, శ్రీకాంత్ రెడ్డి, లడ్డు, కృష్ణ, నర్సింహులు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా విశ్వనాథ్ జన్మదిన వేడుకులు

నవతెలంగాణ-కంగ్టి

బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు విశ్వనాథ్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు మండల కేంద్రమైన కంగ్టిలో సోమవారంఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈసంధర్భంగా విశ్వనాథ్ మాట్లాడుతూ.. సేవ చేయా లనే ధృక్పథంతో ఉన్నానని.. ఇకనుంచి ప్రజల మధ్యే ఉంటూ సేవా కార్యక్రమాలు చేపడతానన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవాకార్యకర్త గాజులపాడ్ సంతోష్, అంబాజి, మాజీసర్పంచ్ శంకర్ వాసర్, ప్రకాశ్, విలాస్ రావ్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.



నూతన తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-ఝరాసంగం

ఝరాసంగం నూతన తహసీల్దార్‌గా సంజీవరావు ఇటీవలే బాధ్యతలు చేపట్టారు. కాగా ఆయన్ను సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అజీజ్, చీలపల్లి బీఆర్ఎస్ గ్రామ నాయకులు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



ఘనంగా నాగుల పంచమి

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం, భారతినగర్ డివిజన్లు మరియు తెల్లాపూర్ మున్సిపాల్టీ పరిధిలోని గ్రామాల్లో సోమవారం నాగుల పంచమి పండుగను ప్రజలు ఘనంగా జరిపారు. ఉదయాన్నే మహిళలు దేవాలయాల వద్దకు వెళ్లి పూజలు నిర్వహించి పాము పుట్టలో పాలు పోసి పూజలు నిర్వహించారు. భారతీ నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి రామచంద్రారెడ్డి నగర్ కాలనీలోని దుర్గామాత ఆలయంలో గల నాగేంద్రులకు పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ ప్రాంతంలోని గాంధీనగర్‌లో బాబు, సునీత దంపతులు నివసిస్తున్నారు. 12 రోజులు క్రితం సునీత పండంటి బాబుకు జన్మనిచ్చింది. కానీ అనారోగ్య సమస్యలతో ఆమె మృతి చెందింది. వాళ్లది నిరుపేద కుటుంబం కావడంతో అంత్యక్రియలకు ఇబ్బంది పడుతుండగా.. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ బొల్లారం అధ్యక్షుడు కేజీఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఘటనా స్థలానికి వెళ్లి బాధిత కుటుంబానికి మనోధైర్యం చెప్పారు. అంత్యక్రియల కోసం రూ.10వేల ఆర్థిక సాయం చేశారు. దీంతో కాలనీ వాసులు ఆనంద్ కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు చెప్పారు.

జీఎంఆర్‌కు మూడోసారి అవకాశం

- పటాన్‌చెరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా టిక్కెట్ కేటాయింపు



బయోడేటా

పేరు	: గూడెం మహిపాల్‌రెడ్డి
జననం	: సెప్టెంబర్ 19-9-1963
విద్యాభ్యాసం	: ఇంటర్మీడియట్
తల్లితండ్రులు	: మానెమ్మ, కీ.శే సత్తిరెడ్డి
కుమారులు	: విష్ణువర్ధన్‌రెడ్డి,విక్రమ్‌రెడ్డి
కుమార్తె	: రాజేశ్వరి

నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడోసారి గూడెం మహిపాల్‌రెడ్డికే సీఎం కేసీఆర్ టిక్కెట్ కేటాయించారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం సీఎం కేసిఆర్ ఆశీస్సు లతో 2014 ఎన్నికల్లో పటాన్‌చెరు నియో జకవర్గం నుంచి 18,886 ఓట్ల మెజా ర్టీతో ఎమ్మెల్యే గెలుపొందారు. 2018లో మరోసారి ప్రజల ఆశీస్సులతో 37,699 మెజారిటీతో ఘన విజయం సాధించారు. ముచ్చటగా మూడోసారి కూడా ప్రజల ఆశీస్సులతో హ్యాట్రిక్ విజయం సాధించాలని పట్టుదలతో ఉన్నారు.


రాజకీయ నేపథ్యం..

1995లో పటాన్‌చెరు గ్రామ పంచాయతీలో ఎంపీటీసీగా గూడెం మహిపాల్‌రెడ్డి రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 2001లో పటాన్‌చెరు మండల పరిషత్ అధ్యక్షుడిగా ఎన్నిక య్యారు. అదే సంవత్సరం ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 2009 పటాన్‌చెరు శాసనసభకు జరిగిన తొలి ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ నుండి పోటీ చేసి 16,921 ఓట్లు సాధించారు. 2014, 2018లో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు.

భూపాల్‌రెడ్డికే ఖేడ్ ఎమ్మెల్యే టిక్కెట్

బయోడేటా

పేరు	: మహారెడ్డి భూపాల్‌రెడ్డి
జననం	: 7-5-1960
గ్రామం	: ఖానాపూర్-కె
మండలం	: కల్హేర్
తల్లిదండ్రులు	: శకుంతలమ్మ, వెంకట్‌రెడ్డి
విద్యాభ్యాసం	: బీఎస్సీ



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మరోమారు మహారెడ్డి భూపాల్‌రెడ్డికే సీఎం కేసీఆర్ టిక్కెట్ కేటాయించారు. 2009లో మొదటిసారిగా బీఆర్ఎస్ నుంచి భూపాల్‌రెడ్డి ఎమ్మెల్యేగా పోటీచేసి ఓడిపోయారు. అనంతరం 2014 ఎన్నికల్లోనూ ఓడిపోయి రెండో స్థానంలో నిలిచారు. అనంతరం 2016లో జరిగిన ఉపఎన్నికల్లో 53,625 మెజార్టీతో విజయ ఢంకా మోగించారు. 2018లోనూ 58,508 మెజార్టీతో విజయం సాధించారు. ఇప్పుడు మరోసారి గెలిచి సీఎం కేసీఆర్ నమ్మకాన్ని నిలబెట్టాలని పట్టదలతో ఉన్నారు.

రాజకీయ ప్రస్థానం :

టీడీపీ కల్హేర్ మండలాధ్యక్షుడిగా ఆరేండ్లు సేవలందించారు. కల్హేర్ పీఏసీఎస్ చైర్మెన్‌గా 25ఏండ్లు పని చేశారు. మెదక్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్‌గా ఏడేండ్లు బాధ్యతలు చేపట్టారు. 2008 ఫిబ్రవరి 18న బీఆర్ఎస్‌లో చేరారు. 2008 నుంచి 2016 వరకు బీఆర్ఎస్ పార్టీ రైతుబంధు రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగారు. అనంతరం 2009 సాధారణ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. 2014 ఎన్నికల్లోనూ ఓడిపోయారు. అనంతరం 2016 ఉప ఎన్నికల్లో, 2018 సాధారణ ఎన్నికల్లో వరుసగా విజయం సాధించారు.

గ్రామాలను ఆదర్శంగా తీర్చుదిద్దుతున్నాం



నవతెలంగాణ-పటాన్‌చెరు

నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.పటాన్ చెరు మండలం ముత్తంగి గ్రామంలో జీవిఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో మూడు కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీరోడ్ల నిర్మాణ పనులకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పటాన్ చెరు నియోజకవర్గంలోని గ్రామాలు పట్టణాలకు దీటుగా అభివృద్ధి పథంలో ముందుకు వెళుతున్నాయన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తున్నామన్నారు. జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సంస్థ సౌజన్యంతో గ్రామాల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉపేందర్, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మెన్ కుమార్ గౌడ్, నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు జిల్లాస్థాయి శిక్షణా తరగతులను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

సెప్టెంబర్ 3,4 తేదీల్లో కొండాపూర్ మండల కేంద్రంలో జరగనున్న తెలంగాణ రైతు సంఘం సంగారెడ్డి జిల్లాస్థాయి శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని రైతుసంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.రాజయ్య, నర్సింహారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సంగారెడ్డిలోని కెవల్ కిషన్ భవన్‌లో సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. నేటికీ అత్యధిక జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారున్నారు. దేశవ్యాప్తంగా నేడు వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో ఉన్నదని.. రైతుకు సేద్యం భారంగా మారిందన్నారు. దేశ ప్రజలందరికీ అన్నం పెట్టే అన్నదాత తమ ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి కేంద్ర ప్రభుత్వం సబ్సిడీలను పూర్తిగా తగ్గించిందన్నారు. ఎరువులు విత్తనాలు వ్యవసాయ పెట్టుబడుల ఖర్చు పెరిగి.. దేశ వ్యాప్తంగా 3.50 లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. 'రైతన్నను రక్షించండి.. వ్యవసాయ రంగాన్ని కాపాడండి' అని రైతు సంఘం అనేక ఉద్యమాలు కూడా చేసిందన్నారు. ఈ నేపథ్యంలో వచ్చేనెలలో జరిగే శిక్షణా తరగతులకు జిల్లాల్లోని నలుమూలల నుంచి రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు జయరాజు, యాదవరెడ్డి, సహాయ కార్యదర్శి శ్రీనివాస్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



'గృహలక్ష్మి'లో వికలాంగులకు 5 శాతం కేటాయించాలి

- ఎన్పీఆర్డీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా



నవతెలంగాణ-జోగిపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు ఐదు శాతం కేటాయించాలని ఎన్పీఆర్డి అందోల్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు తాళ్ల మల్లేశం, మన్నె పోచయ్యలు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎన్పీఆర్డీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట వట్టిపల్లి, పుల్కల్, మునిపల్లి, అందోల్ వికలాంగులు సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంత్యోదయ రేషన్ కార్డుల్లో వికలాంగులకు 5శాతం ఇవ్వాలి, డబుల్ బెడ్ రూంలో, దళితబంధు పథకంలో వికలాంగులకు 5శాతం కేటాయించాలన్నారు. చదువుకున్న వికలాంగులకు బ్యాక్లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, ప్రతినెల పెన్షన్ ఒకటో తేదీ నుండి పదిలోపు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయంలో ర్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ నిరసనలో పుల్కల్ మండలా ధ్యక్షులు రామచందర్, నాగయ్య, యాదయ్య, ఆంజనేయు లు, చెన్నయ్య, రాష్ట్ర మహిళా అధ్య క్షురాలు సాయమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

చింతా ప్రభాకర్‌కు మూడోసారి ఛాన్స్..

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండోసారి చింతా ప్రభాకర్ అవకాశం దక్కింది. సీఎం కేసీఆర్ సోమవారం ప్రకటించిన అభ్యర్థుల్లో.. సంగారెడ్డి నియోజకవర్గం నుంచి వరుసగా రెండోసారి చింతా ప్రభాకర్‌కు టికెట్ కల్పించారు. సీఎం కేసీఆర్ తనపై నమ్మకంతో టిక్కెట్ ఇచ్చినందుకు.. విజయం సాధించి ఆయన నమ్మకాన్ని నిలబెడతానని చింతా ప్రభాకర్ తెలిపారు.

బయోడేటా

పేరు	: చింతా ప్రభాకర్
జననం	: 10-8-1959
మండలం	: సదాశివపేట్
నియోజకవర్గం	: సంగారెడ్డి
భార్య	: అరుణ
కూతురు	: స్రవంతి
కొడుకు	: సాయినాథ్
విద్యాభ్యాసం	: ఇంటర్



రాజకీయ ప్రస్థానం..

1995లో టీడీపీ నుంచి సదాశివపేట మున్సిపల్ చైర్పర్సన్‌గా గెలిచారు. సదాశివపేట పట్టణాభివృద్ధిలో కీలకంగా పనిచేశారు. 20 ఏండ్లుగా కార్మిక నేతగా అనుభవం ఉన్నది. కార్మికుల శ్రేయస్సు కోసం పరిశ్రమల్లో ఉద్యోగాలు కల్పించడంలో ముందున్నారు. 1999లో జనరల్ ఎలక్షన్లో టీడీపీ బీజేపీ అలయన్స్‌లో ఎమ్మెల్యే ఎంపీ గెలుపులో కీలక పాత్ర పోషించారు. 2009లో జనరల్ ఎలక్షన్‌లో సంగారెడ్డి నియోజవర్గం నుంచి టీడీపీ తరపున పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓటమి చెందారు. 2009లో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. 2011లో కేసీఆర్ పిలుపుమేరకు బీఆర్ఎస్‌లో చేరారు. 2014లో సంగారెడ్డి నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి ఘనవిజయం సాధించారు. 2018 ఎన్నికల్లో స్వల్ప ఓట్లతో ఓడిపోయారు. 2018 నుంచి సంగారెడ్డి నియోజకవర్గంలో ప్రజల్లో అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కీలకపాత్ర పోషించారు. తన సేవలను గుర్తించి తిరిగి మళ్ళీ పోటీ చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్ళీ అవకాశం ఇచ్చారు. బీఆర్ఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా, తెలంగాణ స్టేట్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ గా బాధ్యతలు చేపడుతున్నారు. సీఎం కేసీఆర్ మరొక్కసారి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.

అందోల్ టిక్కెట్ క్రాంతి కిరణ్‌కే..

- రెండోసారి అవకాశమిచ్చిన అధిష్టానం

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండోసారి చంటి క్రాంతి కిరణ్‌కే అవకాశం దక్కింది. ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్ సోమవారం 115 మంది ఎమ్మెల్యే అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. కాగా అందోల్ నియోజకవర్గం నుంచి వరుసుగా రెండోసారి ఎమ్మెల్యే చంటిక్రాంతి కిరణ్‌కే టిక్కెట్ కేటాయించారు. జర్నలిస్టుగా ప్రస్థానాన్ని ప్రారంభించిన చంటి క్రాంతి కిరణ్.. ఎమ్మెల్యే స్థాయికి ఎదిగారు. 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా ఆందోల్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, ప్రజల్లో తన స్థానాన్ని సుస్థిరం చేసు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రెండోసారి తనపై నమ్మకంతో ఎమ్మెల్యే అభ్యర్థిగా తన పేరును సీఎం కేసీఆర్ ప్రకటించడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్‌కు రెండు కండ్లుగా ఉన్న హరీశ్‌రావు, కేటీఆర్‌లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తనను ఆశీర్వదిస్తున్న నియోజకవర్గ ప్రజలకు, బీఆర్ఎస్ నాయకులకు రుణపడి ఉంటానన్నారు.

బయోడేటా

పేరు	: చంటి క్రాంతి కిరణ్
జననం	: 06-12-1976
తల్లిదండ్రులు	: కొమురమ్మ-భూమయ్య
భార్యపేరు	: పద్మావతి
కుమారుడు	: అశాంక్
గ్రామం	: పోతులబోగోడ
మండలం	: వట్‌పల్లి
నియోజకవర్గం	: అందోల్
జిల్లా	: సంగారెడ్డి
విద్యాభ్యాసం	: బిఎ, ఎల్.ఎల్.బి కంప్లీట్



రాజకీయ ప్రస్థానం :

రాష్ట్రస్థాయిలో జర్నలిస్టుగా పనిచేస్తూనే.. జర్నలిస్టుల సమస్యలపై యూనియన్‌లో పట్టు సాధించారు. తెలంగాణ జర్నలిస్టుల యూనియన్‌కు రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. 2006లో పటాన్చెరు నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున జెడ్పీటీసీగా పోటీ చేసి గెలుపొందారు. ఆ తర్వాత తన సొంత నియోజకవర్గమైన అందోల్‌లో పలు సేవా కార్యక్రమాలు చేశారు. బీఆర్ఎస్‌తో తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. 2018లో జరిగిన ముందస్తు ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్ పై పోటీ చేసి అప్పటి మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహపై 16వేలకు పైగా ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు.

పటాన్‌చెరులో హ్యాట్రిక్ విజయాన్ని సాధిస్తా

- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



నవతెలంగాణ-పటాన్‌చెరు

సీఎం కేసీఆర్ తనపై నమ్మకంతో మూడోసారి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారని.. ప్రజల ఆశీ స్సులతో హ్యాట్రిక్ విజయాన్ని సాధించి ఆయన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. ప్రతి ఇంట్లో సంక్షేమం.. ప్రతి ఇంటి ముంగిట అభివృద్ధి అన్న నినాదంతో గ్రామాలన్నింటినీ ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నా మన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు కేటీఆర్, తన్నీరు హరీశ్‌రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

అంబరాన్ని అంటిన బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు..

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి మూడోసారి టిక్కెట్ ప్రకటించడంతో.. పటాన్‌చెరుతోపాటు నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, జీఎంఆర్ అభిమానులు, కార్యకర్తలు టపాకాయలు కాలుస్తూ మిఠాయిలు పంచుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. పటాన్‌చెరులో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అఫ్జల్ ఆధ్వర్యంలో సంబురాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయకుమార్, పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాలో మూడు చోట్ల సీపీఐ అభ్యర్థుల పోటీ



నవతెలంగాణ-జహీరాబాద్

జిల్లాలోని జహీరాబాద్, సంగారెడ్డి, నారాయణఖేడ్ నియోజకవర్గాల్లో సీపీఐ అభ్యర్థులు శాసనసభకు పోటీ చేయనున్నట్టు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాల్ ప్రకటించారు. స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంతో బీఆర్ఎస్ కుమ్మక్కై, రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నదన్నారు. గతంలో మునుగోడు బై ఎలక్షన్లో కూడా సొంతగా ముందుకెళ్తే గెలవమనే భయంతో కమ్యూనిస్టు పార్టీలతో పొత్తు పెట్టుకొని గెలిచిందని.. గెలిచిన తర్వాత మాట మార్చిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలు గ్రహించాలన్నారు. ఓట్ల కోసం ప్రజలకు బీసీ, దళిత, మైనారిటీ, క్రిస్టియన్‌బంధు అంటూ సీఎం కేసీఆర్ ఎర వేస్తున్నారన్నారు. స్థానికంగా జహీరాబాద్‌లో అనేక పరిశ్రమలు ఉన్నాయని.. కొత్తగా నిమ్జ్ కూడా వస్తున్నదని అయితే స్థానిక యువతకు మాత్రం ఉద్యోగ అవకాశాలు రావడం లేదన్నారు. జహీరాబాద్ నిధులను కూడా మంత్రి హరీశ్‌రావు దోచుకొని సిద్ధిపేటకి తరలిస్తున్నారని ఆరోపించారు. గడిచిన నాలుగున్నర ఏండ్లలో స్థానిక ఎమ్మెల్యే మాణిక్‌రావును కేవలం రబ్బర్ స్టాంప్‌లాగా వాడుకున్నాడని ధ్వజమెత్తారు. మంత్రి చేసిన మోసాన్ని వ్యతిరేకించిన హంగ్రేల్లి రాములును పార్టీ నుంచి సస్పెండ్ చేయించాడన్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజలు మంత్రి హరీశ్‌రావుకు బుద్ధి చెప్పాలన్నారు. సీపీఐ తరపున జిల్లాలో మూడు స్థానాల్లో నిలబడి విజయం సాధిస్తామన్నారు.వారంలోగా జహీరాబాద్ అభ్యర్థిని కూడా ప్రకటిస్తామన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు











నవతెలంగాణ-జోగిపేట

ఆందోల్ నియోజకవర్గం నుంచి 2వసారి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా చంటి క్రాంతి కిరణ్‌కు సీఎం కేసీఆర్ అవకాశం కల్పించడం పట్ల జోగిపేట పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున బాణాసంచాలు కాల్చారు. స్వీట్లు పంపిణీ చేశారు. క్రాంతి అన్నా నాయకత్వం వర్ధిల్లాలి.. జై జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గూడెం మల్లయ్య, వైస్ చైర్మెన్ ప్రవీణ్, మాజీ మార్కెట్ చైర్మన్ మల్లికార్జున్ గుప్తా, కౌన్సిలర్ చందర్, దుర్గేష్, నాగరాజు, మాజీ కౌన్సిలర్లు గోపాల్‌రావు, సునీల్, లక్ష్మణ్, మండల, పార్టీ పట్టణాధ్యక్షులు లక్ష్మీకాంతరెడ్డి, శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడిదల : పటాన్చెరువు నియోజకవర్గ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి మూడోసారి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ముఖ్యమంత్రి కేసీఆర్ టిక్కెట్ కేటాయించడం పట్ల గుమ్మడిదల మండలంలోని వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రానికి చేరుకుని సంబురాలు జరిపారు. టపాకాయలు కాల్చి.. 'పటాన్చెరువు గడ్డ జీఎంఆర్ అడ్డా.. జై కేసీఆర్ జై జై కేసీఆర్' అంటూ నినాదాలు చేశారు.

జహీరాబాద్ : జహీరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే మాణిక్‌రావుకు టికెట్ కేటాయించడం పట్ల.. బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు అంబరాన్నంటాయి. క్యాంపు కార్యాలయం నుంచి భారీ ర్యాలీ నిర్వహించి బాణాసంచా పేల్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మయూద్దీన్ తాజోద్దీన్, మజార్‌లతోపాటు నియోజకవర్గంలోని సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

జిన్నారం : పటాన్చెరువు అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి బీఆర్ఎస్ టికెట్ ప్రకటించడంతో పార్టీ మండలాధ్యక్షులు రాజేష్, సర్పంచ్ జనార్దన్ ఆధ్వర్యంలో నల్తూరు లో సంబురాలు జరిపారు. ఈ సందర్భంగా పార్టీ అధినేత కేసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బాణాసంచా పేల్చి బీఆర్ఎస్ జిందా బాద్ అం టూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు భీమ్రావు, పద్మారావు, కుమార్, బిక్షపతి, ఇంద్రుడు, మల్లేష్, వీరేశం, లక్ష్మణ్, మల్లయ్య, సాయి దీపక్, రాజు, నర్సింలు,రాములు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు

సదాశివపేట : సంగారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా చింతా ప్రభాకర్‌కు టికెట్ కేటాయించడం పట్ల సదాశివపేట అంబేద్కర్ విగ్రహం దగ్గర బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పటాకులు కాలుస్తూ.. కార్యకర్తలు డ్యాన్సులు చేశారు. మిఠాయిలు పంచుకుంటూ సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నమస్కరించి.. పార్టీ మండలాధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు మాట్లాడుతూ.. సంగారెడ్డి అభ్యర్థిగా చింతా ప్రభాకర్‌ను సీఎం కేసీఆర్ ప్రక టించడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ మేరకు సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌కు ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు సుధీర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, కార్యదర్శి ఆరిఫ్, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి



- జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోనే గ్రామాలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందాయని జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. మనోహరాబాద్ మండలం కేంద్రంలోని బాలాజి కాలనీలో రూ. 10 లక్షల జెడ్పీ నిధులతో అండర్ గ్రౌండ్ పనులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ గత యాభైఏండ్లలో ఏ పార్టీ కూడా చేపట్టని విధంగా గ్రామాలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందాయన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయించడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ పాలనలోనే ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ డిప్యూటీ ఈఈ నర్సింలు, నాయకులు పురం రవిముదిరాజ్, రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్‌ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్‌ముదిరాజ్, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, ఆత్మా కమిటీ డైరెక్టర్ బండారు భిక్షపతి, నాగిరెడ్డి, వంగాల రమేష్‌గౌడ్, ఏఈ మధు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి 44పై లారీ బోల్తా



నవతెలంగాణ-నార్సింగి

మండలంలోని జాతీయ రహదారి 44పై వారం లోపు మూడు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. రాను రాను జాతీయ రహదారి రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారుతుంది. సోమవారం తెల్లవారు జామున 5:30 గంటలకు డ్రైవర్ సందీప్ పాండే నాగపూర్ నుంచి హైదరాబాద్‌కు లారీలో చెక్కలు లోడుతో జాతీయ రహదారిపై వెళ్తుండగా వెనుక వైపు నుంచి అతివేగంగా వచ్చిన గుర్తు తెలియని కంటైనర్ లారీ దాటుతూ వెళ్లడంతో ఒక్కసారిగా ఎడమ వైపు మళ్ళించడంతో లారీ రోడ్డు దిగి బోల్తా పడింది. ప్రమాదంలో లారీ దెబ్బ తినగా, ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. వారం రోజుల లోపు మూడు ప్రమాదాలు జరగడం, వాటి కారణం పరిశీలిస్తే అన్నిటిలోనూ అతివేగం కారణంగా కనిపిస్తుంది. డ్రైవర్లు వాహనం నడిపేటప్పుడు జాగ్రత్తగా, పరిమిత వేగంలో వాహనం నడిపి ప్రమాదాల బారిన పడకుండా తమను తాము కాపాడుకోవాలి.

ఇల్లు కూలిన లబ్దిదారులకు చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

గత నెల రోజుల క్రితం కురిసిన వర్షాలకు ఇల్లు కూలిన బాధితులకు ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం మంజూరైనట్టు తూప్రాన్ తహల్దార్ విజయలక్ష్మి పేర్కొన్నారు. తూప్రాన్ మండలం యావాపూర్ గ్రామంలో కురిసిన వర్షాలకు పది ఇండ్లు కూలిపోయినట్టు తెలిపారు. అందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక్కోక్కరికి రూ.3200 మంజూరైనట్టు తెలిపారు. కాగా ఇప్పటి వరకు ఏడుగురు లబ్దిదారుకలు వారి బ్యాంకు ఖాతాలల్లో జమచేయగా సోమవారం ముగ్గురు లబ్దిదారులకు చెక్కులను అందజేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్‌రెడ్డి, యావాపూర్ సర్పంచ్ శేరి నర్సింహరెడ్డి, శంకర్‌రెడ్డి, సురెందర్‌రెడ్డిలతో పాటు లబ్దిదారులు పాల్గొన్నారు.

నార్సింగి ఎస్ఐను సన్మానించిన సర్పంచ్



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రం నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన అహ్మద్ మోహిఉద్దీన్ ను స్థానిక పోలీస్ స్టేషన్‌లో జప్తి శివనూర్ గ్రామ సర్పంచ్ షరీఫ్ షేక్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా షరీఫ్‌తో పాటు గ్రామ మాజీ ఉపసర్పంచ్ మండల మైనారిటీ అధ్యక్షుడు రుక్మద్దిన్, మైనారిటీ నాయకుడు మున్వర్, గణేష్, సిరబోయిన నాగేష్, సూరారం రమేష్‌లో పాల్గొన్నారు.

మహా ధర్నాకు తరలిన తపస్ బృందం



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం తపస్ ఉపాధ్యాయ బృందం హైదరాబాద్ ఇంద్ర పార్క్‌లో తలపెట్టిన మహాధర్నకు సోమవారం తరలివెళ్లారు. ప్రభుత్వం వెంటనే పిఆర్సి కమిటీ ఏర్పాటు చేయాలని, సీపీఎస్ రద్దు చేసి, ఓ పీఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పండిట్, పీఈటి పోస్టులు అప్‌గ్రేడ్ చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో స్కావెంజర్లను నియమించాలని, కేజీబీవీపీ గురుకుల పాఠశాల సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయుడులు డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు టైం స్కేల్ ప్రకటించి ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని, ఉద్యోగ విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలని తమ డిమాండ్ల సాధనకై ఉపాధ్యాయలం తరలి వెళ్తున్నామని రాష్ట్ర బాధ్యులు ఆర్వి రామారావు, జిల్లా బాధ్యులు చక్రవర్తి, తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రావుల వెంకటేష్ జెట్టి మల్లేష్ తిరుపతి అమరేశ్వరి రమేష్ దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా అర్హులైన వారికి దళిత బంధు ఇవ్వాలి

- కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి సంగమేశ్వర్



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

రాజకీయాలకతీతంగా అర్హులైన వారందనికి దళిత బంధు ఇవ్వాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి సంగమేశ్వర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గల మహాత్మా గాంధీ విగ్రహం నుంచి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సంగమేశ్వర్ మాట్లాడుతు మండలంలోని దళితులందరికీ రాజకీయాలకతీతంగా దళిత బంధు గృహలక్ష్మి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలన్నారు. కానీ ఈ మండలంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులకు మాత్రమే దళిత బంధు పథకం ఇస్తున్నారని విమర్శించారు డబల్ బెడ్ రూమ్, గృహ లక్ష్మి కేటాయింపులు కేటాయించడంలో అధికారులు నిష్పక్షపాతంగా సర్వేలు నిర్వహించి కేటాయించాలన్నారు లేనిచో ప్రజా సంఘాలను ఐక్యం చేసి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో టెంకటి సర్పంచ్ గడ్డం సుధాకర్ అంబేద్కర్ సంఘం నాయకులు కిషన్ మాణిక్యం అశోక్ కిరణ్ సాయిలు నాగయ్య బాలయ్య రమేష్ ముత్తయ్య దేవయ్య దుర్గమ్మ వినోద చంద్రమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థులకు భారీ మెజారిటీ తెస్తాం



నవతెలంగాణ-నార్సింగి

బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ సోమవారం ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు ప్రకటించిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఎంపిపి సబిత రవీందర్ స్పష్టం చేశారు. నార్సింగి మండలం లోని నాలుగు గ్రామాలు దుబ్బాక నియోజకవర్గంలో మూడు గ్రామాలు మెదక్ నియోజకవర్గంలోనికి వస్తాయి. పార్టీ టికెట్ల పంపిణీ ఖరారు అయిన సందర్భంగా మండల కేంద్రంలో నార్సింగి ఎంపిపి సబిత రవీందర్ విలేకరులతో మాట్లాడారు. దుబ్బాక నుంచి కొత్త ప్రభాకర్ రెడ్డికి, మెదక్ నుంచి పద్మా దేవేందర్ రెడ్డిలకు పార్టీ టికెట్‌లు ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేశారు. పార్టీ నిర్ణయం ప్రకారం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి అటు దుబ్బాకలోనూ ఇటు మెదక్ లోనూ బీఆర్ఎస్ అభ్యర్థులకు భారీ మెజార్టీ సమకూరుస్తామన్నారు. ఈ నెల 23న మెదక్ పట్టణంలో జరిగే సీఎం కేసీఆర్ సభకు భారీగా తరలి రావాలని, సభను విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థులు క్రమశిక్షణతో తల్లి, తండ్రి, గురువులను పూజించాలి



- కళాశాలకు, అంగన్వాడి కేంద్రాలకు కుర్చీలు అందజేత

నవతెలంగాణ-చేగుంట

విద్యార్థులు మంచి క్రమశిక్షణ కలిగి ఉండాలని, చక్కగా చదివి గురువులకు తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని మైనార్టీ నాయకులు మహమ్మద్ రఫీ అన్నారు. చేగుంట పట్టణ కేంద్రంలోని గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో కుర్చీల కొదవ ఉన్నదని కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ నాయుడు తెలపడంతో వెంటనే స్పందించిన మైనార్టీ నాయకులు మహమ్మద్ రఫీ సోమవారం కళాశాలకు ఫర్నిచర్‌ను అందజేశారు. అనంతరం మూడు అంగన్వాడి కేంద్రాలకు కుర్చీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బాగా చదువుకున్నారని, అబ్దుల్ కలాం మంచి సైంటిస్ట్ అని, అలాగే విద్యార్థులు గురువులు బోధించిన పాఠాలను చక్కగా చదివి మంచి ప్రయోజకులు కావాలన్నారు. కళాశాలలో చదివే పేద విద్యార్థులకు ఎప్పుడు అండగా ఉంటానని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ దాతల సహాయంతో నాటి నుంచి ఇప్పటివరకు స్వచ్ఛంద సంస్థలు, మీడియా ప్రతినిధులు, దాతలు సహాయ సహకారాలు అందిస్తున్నారని, అలాగే తమ కళాశాలకు ఫర్నిచర్ అందించిన దాత మహమ్మద్ రఫీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మండల అధ్యక్షులు మొహమ్మద్ అలీ, బీసీ సంఘం అధ్యక్షులు రవి, యువత అధ్యక్షులు డిష్ రాజు, కళాశాల అధ్యాపకులు ప్రమీల, జయశ్రీ, ఫ ర్జన బేగం, స్వర్ణలత, వెంకటేశం, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

మెదక్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పద్మాదేవేందర్ రెడ్డి

- తొలి జాబితాలో ప్రకటించిన సీఎం కేసీఆర్
- నియోజకవర్గంలో సంబురాలు చేసుకున్న పార్టీ శ్రేణులు

నవతెలంగాణ-మెదక్

మెదక్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పద్మాదేవేందర్ రెడ్డి పేరును తొలి జాబితాలో సీఎం కేసీఆర్ ప్రకటించడంతో సోమవారం నియోజకవర్గంలో ఆ పార్టీ శ్రేణులు టపాసులు కాల్చి మిఠాయిలు తినిపించి సంబురాలు చేసుకున్నారు. మెదక్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు చేరుకొని సంబరాల్లో పాల్గొన్నారు. అక్కడి నుంచి రాందాస్ చౌరస్తా వద్దకు బైక్ ర్యాలీ నిర్వహించారు. చౌరస్తా వద్ద టపాసులు కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మెదక్ మున్సిపల్ చైర్మెన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున గౌడ్, మెదక్ పార్టీ పట్టణ అధ్యక్షులు గంగాధర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తొలి జాబితాలోనే 115 మంది అభ్యర్థులను ప్రకటించి దమ్మున్న నాయకుడని నిరూపించుకున్నాడన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవకే అంకితమైన పద్మాదేవేందర్ రెడ్డి విజయం ఖాయమైందన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా విజయాన్ని అడ్డుకోలేరని





నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్ పర్సన్ లావణ్య రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, ఆత్మ కమిటీ చైర్మన్ అంజ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, జయరాజ్, లక్ష్మీనారాయణ గౌడ్, కిషోర్, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఉమర్, మెదక్ పిఎసిఎస్ చైర్మన్ సిహెచ్ హనుమంత్ రెడ్డి, మెదక్ మండలం రైతుబంధు అధ్యక్షులు కిష్టయ్య, హవేళి ఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శంకర్, సాయిలు నాయకులు లింగ రెడ్డి, అరవింద గౌడ్, ప్రభు రెడ్డి, హమీద్,రవి యాదవ్, జుబేర్, ముజీబ్, సాదిక్, సతీష్, నవీన్, నగేష్, గట్టేష్, రుక్మ చారి, ముకుందం, మేకల సాయిలు, కిష్టా గౌడ్, రాజేశ్వర్ రావు, శ్రీనివాస్, పోచయ్య, రమేష్, కృష్ణ, కిరణ్, భవన్, మహేష్ చాంద్ పాషా, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ నుంచి గులాబి అధినేత కేసీఆర్ పోటీతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆనందం

- టపాకాయలు కాలుస్తూ మిఠాయిలు తినిపించుకున్న నాయకులు
- లక్షల మెజారిటీతో కేసీఆర్‌ను గెలిపించుకుంటాం
- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్‌రెడ్డి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

మూడవ సారి కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నుంచి పోటీలో ఉంటున్నట్టు ప్రకటన రావడంతో బీఆర్ఎస్ పార్టీ నాయకుల్లో ఆనందం వ్యక్తమవుతుంది. గజ్వేల్ నుంచి గులాబి బాస్ కేసీఆర్ పోటీలో ఉంటున్నట్టు ప్రకటించడంతో సోమవారం తూప్రాన్ మనోహరాబాద్ మండలాల్లో బీఆర్ఎస్ నాయకుల్లో ఆనందం నెలకొంది. తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని పోతరాజ్‌పల్లి వద్ద బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని బాణాసంచాలు కాలుస్తూ మిఠాయిలు తినిపించుకున్నారు. తిరిగి మూడవ సారి కేసీఆర్ ఇక్కడి నుంచే పోటీలో ఉండడం పార్టీ నియోజకవర్గ ప్రజల అదృష్టమని బాబుల్‌రెడ్డి పేర్కొన్నారు. గత తొమ్మిది సంవత్సరాలలో యాభై సంవత్సరాల నుంచి జరగని అభివృద్ధిని ముఖ్యమంత్రి కేసీఆర్ చేసి చూపించారన్నారు. తిరిగి కేసీఆర్‌ను లక్షకు పైగా మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. కేసీఆర్ ఇక్కడి నుంచి పోటీలో ఉండడంతో ఇతర పార్టీల నాయకులల్లో ఆందోళన మొదలైందని కాంగ్రెస్, బీజేపీలకు కనీసం డిపాజిట్లు కూడా రాదన్నారు. అందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు లక్షకు పైగా





మెజారిటీ రావడానికి సైనికుల్లా పనిచేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యావాపూర్ సర్పంచ్ శేరి నర్సింహ్మారెడ్డి, శంకర్‌రెడ్డి, దాతర్‌పల్లి నాయకులు అశోక్, నాయకులు మల్లేష్‌యాదవ్ పాల్గొన్నారు.

మనోహరాబాద్‌లో ..

కేసీఆర్ గజ్వేల్ నుంచి పోటీ చేస్తున్నట్టు వచ్చిన ప్రకటనతో మనోహరాబాద్ మండలంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణా సంచాలు కాలుస్తూ మిఠాయిలు తినిపించుకుని ఆనందం వ్యక్తం చేశారు. మనోహరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో మనోహరాబాద్ మడలం కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి జాతీయ రహదారిపై టపాకాయలు కాలుస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని ఢీకొట్టే శక్తి ఏపార్టీకి లేదని పేర్కొన్నారు. పూర్తి మెజారిటీతో రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ కొట్టాల యాదగిరి, సర్పంచ్‌లు నాగభూషణం, మాదవ రెడ్డి, పూల అర్జున్‌లతో పాటు అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు

బీఆర్ఎస్‌ను ఎదుర్కొనే శక్తి ఏ పార్టీకి లేదు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్‌ను తట్టుకునే శక్తి ఏ పార్టీకి లేదని మనోహరాబాద్ మండల ఇన్‌చార్జి కొట్టాల యాదగిరి అన్నారు. సోమవారం మండలంలోని పరికిబండా గౌతోజిగూడ పోతారం కూచారం జీడిపల్లి రామాయపల్లి గ్రామాల్లో పర్యటించి పార్టీ శ్రేణులతో మాట్లాడారు. ఈ నెల 23న మెదక్ లో జరిగే అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి వస్తున్న ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి రాష్ట్ర నాయకులు రేఖల శేఖర్ గౌడ్ మనోహరాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వరతో కలిసి సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో బీఆర్ఎస్ పార్టీకి తిరుగు లేదన్నారు. మెదక్‌లో జరిగే కార్యక్రమానికి మనోహరాబాద్ మండలం నుంచి సుమారు 4000 మందిని తరలించి విజయవంతం చేస్తామన్నారు. మండలంలోని 17 గ్రామ పంచాయతీల సర్పంచులు ఉప సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ కమిటీ అధ్యక్షులు పాలకవర్గ సభ్యులు అనుబంధ సంస్థ కమిటీ సభ్యులు ప్రజలను భారీగా తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్ ముదిరాజ్, నాగభూషణం పెద్దింటి చంద్రయ్యలతోపాటు ఆయా గ్రామాల సర్పంచులు పూల అర్జున్ మాధవరెడ్డి, వెంకటేశ్వర్లు, మల్లేష్, బుల్లెట్ రాజు ఉపసర్పంచులు రేణు కుమార్, వీరేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.



కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

ఈ సందర్భంగా కూచారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన బీఆర్ఎస్‌లో సుమారు 60 మంది చేరారు. సర్పంచ్ జక్కిడి నరేందర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు నరేష్ ముదిరాజుల సహకారంతో చేరిన యువకులకు కొట్టాల యాదగిరి బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. కూచారం గ్రామం ఒకటే కాకుండా మండలంలోని అన్ని గ్రామాల్లో ఇక నుంచి ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరికల కార్యక్రమాలు వరుసగా సాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి, మెదక్ నియోజకవర్గ ప్రజలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి

- రాష్ట్ర పీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

నవతెలంగాణ-వెల్దుర్తి

ముఖ్యమంత్రి కేసీఆర్ మొట్టమొదటగా ఉమ్మడి సంగారెడ్డి, మెదక్ నియోజకవర్గ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, ఆ తర్వాతే మెదక్‌లో పర్యటించాలని రాష్ట్ర పీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలో బస్వాపూర్ పరిసరాల్లో ఉన్న మల్లికార్జున స్వామి దేవాలయ ప్రాంగణంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడారు ఉమ్మడి సంగారెడ్డి, మెదక్ నియోజకవర్గాల ప్రజల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం



వహించారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ పరిపాలన బాగు కోసమే గజ్వేల్, సిద్దిపేట్, సిరిసిల్ల నియోజకవర్గాల్లో మాత్రమే అభివృద్ధి చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి ఇది అభివృద్ధి కాదా అని చెబుతూ మిగతా నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలను అభివృద్ధిని కుంటుపడేటట్లు చేశారన్నారు. వారి బాగోగుల కోసమే మూడు నియోజకవర్గంలో అభివృద్ధి తప్ప ఇతర నియోజకవర్గంలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లు తయారైందన్నారు ఇతర నియోజకవర్గాల్లో ప్రజల డబ్బును దుర్వినియోగం చేశారన్నారు. సంగారెడ్డి, మెదక్ నియోజకవర్గంలో ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులను ఎంత మేర దుర్వినియోగం చేసిందో ప్రజలు గమనిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ఎన్నికల ప్రచారానికి వెళుతూ ఉంటే అడ్డు తగిలి తరిమికొట్టే రోజులు అతి దగ్గరలోనే ఉన్నాయన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫిషర్మెన్ అధ్యక్షుడు తలారి మల్లేశం, అన్వేష్ పోతిరెడ్డి దుర్గా గౌడ్, శ్రీనివాస్, కిష్ట రెడ్డి, నరసింహ రెడ్డి, ప్రభాకర్‌తో పాటు మరి కొంతమంది ఉన్నారు.

హామీలను విస్మరించిన సీఎం కేసీఆర్



- ఏడుపాయల అభివృద్ధి కి రూ. 1001 కోట్లు ఏమయ్యాయి?
- వనదుర్గా మాత ముందు తప్పయిందని ఒప్పుకోవాలి
- పీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ

నవతెలంగాణ-మెదక్: ఇచ్చిన హామీలను విస్మరించిన కేసీఆర్, ఏం ముఖం పెట్టుకొని మెదక్ వస్తున్నారని పీసీసీ అధికార ప్రతినిధి మేడం బాలకృష్ణ మండిపడ్డారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏడుపాయల అభివృద్ధికి రూ. 100 కోట్లు ఇస్తానన్న కేసీఆర్ దాన్ని అమలు చేసిన తర్వాతనే మెదక్‌లో అడుగు పెట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తప్పయిందని ఏడుపాయల వనదుర్గ మాత ముందు కేసీఆర్ ముక్కు నేలకు రాసి, కొబ్బరి కాయ కొట్టి తప్పు జరిగిందని ఒప్పుకోవాలన్నారు. ప్రజలనే కాదు దేవుళ్లను సైతం రాజకీయాల కోసం వాడుకొని ఎలక్షన్లలో లబ్ది పొందాలని కేసీఆర్ చూస్తున్నారని విమర్శించారు. ఈ నెల 23వ తేదీన మెదక్ నూతన కలెక్టరెట్, ఎస్పీ కార్యాలయాల ప్రారంభోత్సవానికి వస్తున్న కేసీఆంకు చిత్తశుద్ధి ఉంటే అభివృద్ధి కోసం ఇచ్చిన హామీల గూర్చి ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ఏడుపాయల అభివృద్ధికి వంద కోట్లు కేటాయించడం జరిగిందని, స్థానిక ఎమ్మెల్యే ఇక్కడ పాలాభిషేకాలు చేశారని, మంత్రులు, ఎమ్మెల్సీ, ఎంపీ, వివిధ సందర్భాల్లో గుర్తుచేశారని కానీ ఇప్పుడు ఆ 100 కోట్లు ఏమయ్యాయని, అల్లుడు హరీష్ రావు జేబులోకి పోయాయా లేదా పద్మాదేవేందర్ రెడ్డి పర్సులోకి పోయాయా అని ప్రశ్నించారు. గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చని సీఎం ఇప్పుడు మెదక్ వచ్చి ఇచ్చే హామీలను చూసి మెదక్ ప్రజలు ఎలా విశ్వసిస్తారన్నారు. తెలంగాణలో రెండవ అతిపెద్ద జాతరైన ఏడుపాయలకు ప్రతి సంవత్సరం జాతరకు పట్టు వస్త్రాలు తప్ప ఖర్చు చేసింది శూన్యమని తెలియజేశారు. ఇప్పటికైనా తప్పు తెలుసుకోవాలని లేకపోతే ఆ పాపం వెంటాడుతుందన్నారు.

పద్మక్కకు బీఆర్ఎస్ టికెట్.. హర్షం వ్యక్తం చేసిన బీర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-నిజాంపేట

సీఎం కేసీఆర్ ముచ్చటగా మూడోసారి మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్‌ను పద్మ దేవేందర్ రెడ్డికి కేటాయించడంతో బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో టపాకాయలు పేల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. గ్రామంలో ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి లక్ష మెజార్టీతో విజయం సాధించడం ఖాయం అంటూ నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సిద్ధిరాములు మాట్లాడుతూ ఎమ్మెల్యే పద్మ



దేవేందర్ రెడ్డికి ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే టికెట్ కేటాయించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికలలో లక్ష మెజార్టీతో పద్మాదేవేందర్ రెడ్డిని హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, సొసైటీ చైర్మన్లు బాపురెడ్డి, అందే కొండల్ రెడ్డి,ఉప సర్పంచ్ బాబు, ఎంపీటీసీ బాల్రెడ్డి, కిష్టారెడ్డి,సురేష్,యూత్ అధ్యక్షులు మావురం రాజు, సంగు స్వామి, సంపత్, రంజిత్ గౌడ్, వై వెంకటేశం, అబ్దుల్ అజీజ్, తిరుమల గౌడ్, రెడ్డి శెట్టి రవీందర్, స్వామి గౌడ్,శ్రీనివాస్ గౌడ్,ఆకుల మహేష్, దయాకర్, నరేందర్, లక్ష్మణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్ పంటలను పరిశీలించిన అధికారి

నవతెలంగాణ-తొగుట



ఆయిల్ పామ్‌లో అంతర్ పంటలు వేసుకోవాలని మండల ఆయిల్ పామ్ అధికారి అరవింద్ అన్నారు. సోమవారం వెంకట్రావుపేట గ్రామంలో చాట్ల పల్లి నవీన్ వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ పామ్‌లో వివిధ రకాల కూరగాయలు సాగు చేసిన అంతర్ పంటలను పరిశీలించారు. ఇతర రైతులు కూడా ఆయిల్ పామ్‌లో ఇతర పంటలు సాగు చేసి లాభాలను పొందాలని సూచించారు. రైతులకు ఏమైనా సందేహాలు ఉన్నట్లైతే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నవీన్ తదితరులు ఉన్నారు.

లచ్చపేటలో రెండో విడత గొర్రెల పంపిణీ

నవతెలంగాణ-దుబ్బాక



రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న గొర్రెల పంపిణీలో భాగంగా సోమవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డులో రెండో విడతలో భాగంగా గొర్రెలను పంపిణీ చేశామని బీఆర్ఎస్ దుబ్బాక మున్సిపల్ ఉపాధ్యక్షుడు సిద్దినబోయిన శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ, మొదటి విడతలో 22 యూనిట్లు (132 జీవాలు), రెండో విడతలో 6 (126 జీవాలు) యూనిట్లు మంజూరైనట్లు చెప్పారు. ఈ సందర్భంగా మంజూరైన యూనిట్లను లబ్ధిదారులకు 10 , 11 వార్డుల కౌన్సిలర్లు కూరపాటి బంగారయ్య, నందాల శ్రీజ శ్రీకాంత్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆత్మ కమిటీ మెంబర్ ఆస రవి, పలువురున్నారు.

ఆసరా పెన్షన్లు అందక లబ్దిదారుల ఇబ్బందులు

నవతెలంగాణ-చేర్యాల



సకాలంలో ఆసరా పెన్షన్లు అందక లబ్దిదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ వికలాంగుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సుతారి రమేష్ తెలిపారు. చేర్యాల మండల కేంద్రంలో సోమవారం విలేకరులతో రమేష్ మాట్లాడుతూ ఆసరా పెన్షన్లు ప్రతి నెల చివరి వారంలో రావడం వల్ల నిత్యావసరాలకు డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం త్వరగా పెన్షన్లను విడుదల చేయాలని, వికలాంగులకు రూ.4 వేలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం జూన్, జూలై, ఆగస్టు కలుపుకొని కొన్ని జిల్లాలలో ఇవ్వలేదని వాటిని వెంటనే లబ్దిదారులకు అందించాలని కోరారు. ఏ అధికారికి చెప్పినా తమ చేతుల్లో ఏమీ లేదంటూ తప్పించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమను పట్టించుకునే నాధుడే కరువయ్యారని, తక్షణమే పెన్షన్లను విడుదల చేయాలని కోరారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్) గ్రామం నుంచి మోతుకులపల్లి వరకు నిర్మించే బీటీ రోడ్డు రెన్యువల్ రూ.2.5 కోట్లతో పనులను సోమవారం ఎమ్మెల్యే సతీష్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లకావత్ మానస సుభాష్, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి, ప్రిన్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, అక్కలపేట ఎంపీపీ మాలోతు లక్ష్మీ బిల్లు నాయక్, జెడ్పీటీసీ భూక్య మంగా, గ్రామ సర్పంచ్ బత్తిని సాయిలు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వంగ వెంకట్రామిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

స్థలాల అన్యాక్రాంతంపై ప్రజావాణిలో వినతి

నవతెలంగాణ-నంగునూరు : మండల కేంద్రమైన నంగునూరులో ముస్లిం, మైనారిటీలకు సంబంధించిన వక్ఫ్, ఖబరస్థాన్, స్మశానవాటిక స్థలాలు అన్యాక్రాంతానికి గురవుతున్నాయని సోమవారం సిద్దిపేట కలెక్టరేట్ ప్రజావాణిలో పిర్యాదు చేశారు. ఆ స్మశాన వాటిక భూములను కాపాడాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. గతంలో కూడా వినతిపత్రం అందజేశామన్నారు. స్పందించిన అధికారులు విచారణ చేపడతామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మస్జీద్ కమిటి నంగునూరు అధ్యక్షుడు గులాం దస్తగిరి, రహీం పాషా, నహీం పాషా, సిరాజ్,బషీర్, మజహర్, ఇమ్రాన్, ఖమురోద్దీన్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-కొండపాక



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయుర్వేదంతోనే పరిపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రజిని అన్నారు. ఆయుష్ డాక్టర్ రజిని ఆధ్వర్యంలో సోమవారం కొండపాకలోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో మాన్ సూన్ హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. 450 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. ఆయుర్వేదంపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పోషకాహారాన్ని తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఫార్మసిస్ట్ శివ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

సర్జరీల్లో దుబ్బాక ఆసుపత్రికి రెండో స్థానం

- డా. హేమరాజ్ సింగ్

నవతెలంగాణ- దుబ్బాక



దుబ్బాక ప్రభుత్వ ఏరి యా వంద పడకల ఆసుపత్రి సర్జరీల్లో "రాష్ట్రంలోనే 2వ స్థానం"లో నిలిచిందని ఆసు పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ తెలిపారు. సోమవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని ప్రభుత్వ ఏరియా వంద పడక ఆసుపత్రిలో ఆయన మాట్లాడారు. జూలై నెలలో చేసిన జనరల్ సర్జరీ విభాగంలో మొదటి స్థానంలో భైంసా ఆసుపత్రి, దుబ్బాక ఏరియా ఆసుపత్రికి రెండవ స్థానం దక్కిందన్నారు. ప్రజలు వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రుల్లో చేరి డబ్బులు వృధా చేసుకోవద్దని ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రికి రావాలని కోరారు.

మంచినీటి ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని దాచారం గ్రామంలో చేపట్టనున్న నూతన మంచినీటి ట్యాంక్ నిర్మాణా నికి సోమవారం ఎంపీపీ నిర్మల,జెడ్పీటీసీ కవిత, ఏఎంసీ చైర్మన్ కచ్చు చంద్రకళ, సర్పంచ్ పెం టమీదీ శ్రీనివాస్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. సుమారు రూ. 18 లక్షలు ఆర్ డబ్ల్యూఎస్ నిధులతో నూతన మంచినీటి నిర్మాణం చేపడుతున్నట్టు సర్పంచ్ శ్రీనివాస్ తెలిపారు. ఎంపీఓ విష్ణు వర్ధన్,ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ రేణుకా, పంచాయతీ కార్యదర్శి సురేశ్, గ్రామస్తులు హాజరయ్యారు.

ప్రభాకర్ రెడ్డికి టికెట్ కేటాయించడం హర్షనీయం

- పార్టీ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి, ఎంపీపీ సాయిలు



నవతెలంగాణ-మిరుదొడ్డి

దుబ్బాక నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి టికెట్ కేటాయించడం హర్షనీయమని పార్టీ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి, ఎంపీపీ సాయిలు అన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి బాణాసంచా కాల్చి సీట్లు పంపిణీ చేసుకొని సంబరాలు నిర్వహించారు. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పేరును ప్రకటించడం పట్ల సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బాలరాజు, వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, నాయకులు లింగం, దుర్గారెడ్డి, బాగులు, కుమార్, హైమద్ పలువురు పాల్గొన్నారు అనంతరం బీఆర్ఎస్వీ నాయకులు గాంధీ చౌరస్తా వద్ద టపాకాయలు కాలచ్చి, సీట్లు పంపిణీ చేసుకున్నారు.

దూల్మిట్ట తహసిల్దారుగా శ్రీనివాస్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-మద్దూరు



దూల్మిట్ట తహసిల్దార్‌గా శ్రీనివాసరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రజల సహకారంతో సేవ చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ గోపాల్, ఆర్ఐ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

అధికారుల తప్పిదం.. ప్రజలకు సంకటం

- తహసీల్దార్ కార్యాలయం తరలింపుపై ప్రజల అసహనం
- గ్రామాలు ఒకవైపు, కార్యాలయం మరోవైపు
- దూరం, రవాణా ఖర్చు ఎక్కువ
- యథావిధిగా కోటిలింగాల ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులు, ప్రజల విజ్ఞప్తి



నవతెలంగాణ -సిద్దిపేటరూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో కొత్త జిల్లాలు, కొత్త రెవెన్యూ మండలాలు, అనుబంధ గ్రామాలు వాటిని గ్రామపంచాయతీగా ఏర్పాటు చేసి గ్రామాల అభివృద్ధి, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సకల సౌకర్యాలు కూడిన కార్యాలయం ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలో కొత్త జిల్లాలు ఏర్పడడంతో సిద్దిపేట జిల్లా నూతన జిల్లాగా ఏర్పాటు చేశారు. సిద్దిపేట నియోజకవర్గంలో నూతన మండలాలుగా సిద్దిపేటఅర్బన్, సిద్దిపేట రూరల్, నారాయణరావుపేట మండలాలుగా ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగానే సిద్దిపేట రూరల్ మండలంలో 14 గ్రామపంచాయతీలను కలిపి మండలం ఏర్పాటు చేశారు. మండలం ఏర్పడడంతో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మండల కార్యాలయాలు ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా తహసీల్దార్ కార్యాలయం మెదక్ రోడ్డు కోటిలింగ ప్రాంతంలో ఏర్పాటు చేసి అక్కడి నుంచి రెవెన్యూ సేవలు అందిస్తున్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని గ్రామాల ప్రజలు రవాణా, దగ్గరగా ఉండడంతో నిత్యం ప్రజలు కార్యాలయం వచ్చి తమ సేవాలను నేరుగా వినియోగించుకుంటున్నారు. ఉన్నట్టుండి ఇప్పుడు కార్యాలయం కోటిలింగాల ప్రాంతం నుండి (బ్లాక్ ఆఫీస్) ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. సుమారు 8 సంవత్సరాల నుంచి కోటిలింగాల ప్రాంతం నుంచి రెవెన్యూ సమస్యలు అందించి ఇప్పుడు అధికారుల సౌలభ్యం కోసం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేయడంతో ప్రజలకు ప్రజాప్రతినిధులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా సిద్దిపేట రూరల్ గ్రామాలు అన్ని మెదక్ రోడ్డు, ముస్తాబాద్ రోడ్డు వైపు ఉండడంతో కోటిలింగాల ప్రాంతం అందరికీ అందుబాటులో ఉంటుంది. రవాణా సౌకర్యం గ్రామాలకు దగ్గరగా, సమయం ఆదా అవుతుంది. కోటిలింగాల ప్రాంతం పేరుగాంచిన ప్రాంతం విద్యార్థులకు, యువకులకు వృద్ధులకు, ప్రతి ఒక్కరికి తెలిసిన విషయం. ఇప్పుడు (బ్లాక్ ఆఫీస్) ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేయడంతో ప్రజలు అక్కడికి వెళ్లాలంటే సిద్దిపేట బస్టాండు వచ్చి మళ్లీ అక్కడి నుంచి ఆటో మీద వెళ్లాల్సి ఉంటుంది. దీనితో ఖర్చు ఎక్కువ, సమయం ఎక్కువ, వృద్ధులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. వెళ్లాలంటే పెద్ద తలనొప్పిగా మారుతుంది. ప్రజల అవసరాలు దృష్టిలో పెట్టుకొని పై అధికారులు కార్యాలయం తిరిగి కోటిలింగాల ప్రాంతం వద్ద ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజలకు అందుబాటులో ఏర్పాటు చేయాలి



గ్రామాల నుంచి వచ్చే ప్రజలకు తహసీల్దార్ కార్యాలయం అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలి. ఇంతకుముందు ఉన్న కోటిలింగాల ప్రాంతం లో ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. అన్ని గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటుంది. మళ్లీ ఇక్కడనే తిరిగి ఏర్పాటు చేయాలి.

- మామిడాల కనకయ్య, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు

ఎమ్మార్వో కార్యాలయం తరలించడం సరికాదు



ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కోటిలింగాల ప్రాంతంలో తహసీల్దార్ కార్యాలయం ఏర్పాటు చేశారు. గత ఎనమిది సంవత్సరాల నుంచి ప్రజలకు అందుబాటులో ఉండి నిత్యం ప్రజలు సేవలను వినియోగించుకుంటున్నారు. అధికారుల సౌలభ్యం కోసం (బ్లాక్ ఆఫీస్) ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేయడం సరికాదు. వెంటనే అధికారులు స్పందించి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కోటిలింగాల ప్రాంతంలో ఎమ్మార్వో కార్యాలయం ఏర్పాటు చేయాలి.

- రెడ్డిమైన అరవింద్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు

మూడోసారి గజ్వేల్ అసెంబ్లీ అభ్యర్థిగా సీఎం కేసీఆర్

నవతెలంగాణ-గజ్వేల్





తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 2023 చివరి దశలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి గజ్వేల్ అసెంబ్లీ స్థానం నుంచి రంగంలో దిగారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత తొలిసారిగా 2014 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్ నుంచి మొదటిసారిగా పోటీ చేసి గెలుపొందారు. తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కేసీఆర్ బాధ్యతలు చేపట్టారు. గజ్వేల్ నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయలు కేటాయించి అభివృద్ధి చేశారు. అంతేకాకుండా గజ్వేల్ అసెంబ్లీ స్థానంలో గెలిచిన అభ్యర్థి రాష్ట్రంలో ఆ పార్టీ అధికారంలోకి వస్తుందని ముఖ్యమంత్రి కేసీఆర్ సెంటిమెంటును గౌరవిస్తూ 2018లో ముందస్తు ఎన్నికల్లో గజ్వేల్ నుంచి రెండోసారి పోటీ చేశారు. మొదటి రెండో విడతలో గజ్వేల్ అభివృద్ధి రెట్టింపుగా జరిగింది. అంతేకాకుండా టికెట్ ఆశించేవారు గజ్వేల్ నుంచి బీఆర్ఎస్‌లో ఉన్నప్పటికీ స్థానిక నాయకత్వం పార్టీ సీనియర్లు సీఎం కేసీఆర్ మరొకసారి గజ్వేల్ నుంచి పోటీ చేయాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. గజ్వేల్ మరింత అభివృద్ధి చెందాలంటే గజ్వేల్ నుంచే పోటీ చేస్తే అదే సెంటిమెంట్‌లో అధికారంలోకి వస్తామని సీనియర్ నేతలు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఇందులో భాగంగానే సోమవారం బీఆర్ఎస్ అధ్యక్షులు, సీఎం కేసీఆర్ 2023 అసెంబ్లీ అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. ఇందులో సీఎం కేసీఆర్ గజ్వేల్ నుంచి పోటీ చేస్తున్నట్లు ప్రకటించడంతో గజ్వేల్ నియోజకవర్గంలో సంబరాలు మిన్నంటాయి. గజ్వేల్ నుంచి మూడోసారి విజయం సాధించి రాష్ట్రంలో హ్యాట్రిక్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని స్థానిక నాయకులు సంబరాలు నిర్వహిస్తున్నారు.

గజ్వేల్ అసెంబ్లీకి 14వ సారి ఎన్నికలు

గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గానికి 2023 జరిగే అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే 14వ సారి గజ్వేల్ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్నాయి. ఇందులో గజ్వేల్ సైదయ్య నాలుగు సార్లు, బెజ్జం సంజీవరావు రెండుసార్లు, గీతారెడ్డి రెండుసార్లు, డాక్టర్ విజయ రామారావు ఒకసారి, తుంకుంట నర్సారెడ్డి ఒకసారి, జీడి ముత్యాలు ఒకసారి, అల్లం సాయిలు ఒకసారి, ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికి రెండుసార్లు పోటీ చేశారు. మూడవసారి రంగంలో ఉంటున్నారు. ఎన్నికలతో గజ్వేల్ అసెంబ్లీకి 14వ సారి ఎన్నికలు జరుగుతున్నాయి.

'దళపతి గజ్వేల్ నుంచే' అని ఆరు నెలల క్రితమే 'నవతెలంగాణ' శీర్షిక

నవతెలంగాణ-గజ్వేల్


నవతెలంగాణ
దళపతి గజ్వేల్ నుంచే

భారత రాష్ట్ర సమితి అధినేత గజ్వేల్ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మూడోసారి కూడా గజ్వేల్ నుంచే పోటీ చేస్తారని ఆరు నెలల క్రితం 'నవతెలంగాణ ' దినపత్రిక శీర్షికతో కథనం ప్రచురించింది. గత ఆరు నెలలుగా సోషల్ మీడియాలో దళపతి గజ్వేల్ నుంచే అనే శీర్షిక చెక్కర్లు కొడుతుంది. భారత రాష్ట్ర సమితి నాయకులు నిత్యం వారి డిపిని ఉపయోగించుకున్నారు. టికెట్ ఆశించే వారి గుండెల్లో 'నవ తెలంగాణ' శీర్షిక కొంత ఆందోళన కలిగించినప్పటికీ ఆ నాయకుల నుంచి కూడా ముఖ్యమంత్రి కేసీఆర్‌ను లక్ష మెజారిటీతో గెలిపిస్తామని ప్రకటింపచేసింది. గజ్వేల్ నియోజకవర్గంలో 'నవ తెలంగాణ' శీర్షిక హైలెట్‌గా నిలిచింది. ఏది ఏమైనా గజ్వేల్ నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ చేస్తామని ప్రకటించడంతో భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు ఊపిరి పీల్చుకున్నారు.



ఏడో సారి బరిలోకి హరీశ్‌రావు

- ఆనందోత్సవాల్లో బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-సిద్దిపేట



2023 అసెంబ్లీ ఎన్నికల కోసం సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితాలో సిద్దిపేట నుంచి ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు పోటీ చేస్తున్నట్లు ప్రకటించడంతో, ఏడోసారి సిద్దిపేట బరిలో హరీష్ రావు తన మార్కును చాటనున్నారు. మొదటి జాబితాలోనే హరీశ్ రావు పేరు ఉండడంతో సిద్దిపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ శ్రేణులు ఆనందోత్సవాలలో మునిగిపోయారు. అభివృద్ధి చేయండి.. ఇంకా అభివృద్ధి చేయండి అనే నినాదంతో వచ్చే ఎన్నికల్లోకి పోతున్నట్లు ప్రకటించిన సీఎం కేసీఆర్... మాటలకు అనుగుణంగా సిద్దిపేట నియోజకవర్గంలో దిన దినం అభివృద్ధి జరుగుతుందని, ఇంకా అభివృద్ధి చేయడానికి హరీశ్ రావు ఎల్లవేళల కృషి చేస్తారని బీఆర్ఎస్ శ్రేణులు చెబుతున్నారు. సిద్దిపేట జిల్లాకు గోదావరి జలాలు వచ్చాయని, రైలు కల త్వరలోనే నెరవేరనున్నదని, ఉద్యోగాల కల్పన కోసం ఐటీ హబ్ నిర్మాణం ఈ మధ్యనే జరిగి, ఈ ప్రాంత యువతకే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ, నీళ్లు నిధులు నియామకాలు లక్ష్యాలను సీఎం కేసీఆర్ సహకారంతో మంత్రి హరీశ్ రావు పూర్తి చేస్తున్నారని చెబుతున్నారు. నాటి ఉద్యమం... నేటి అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా సిద్దిపేట.. హరీశ్‌రావులు నిలిచారు. సిద్దిపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా ఏడోసారి ప్రజల ముందుకు హరీశ్‌రావు రానున్నారు. గతంలో ప్రతిపక్ష అభ్యర్థులకు ఎన్నికల్లో డిపాజిట్ దక్కకుండా లక్షకు పైగా మెజార్టీని హరీశ్ రావు సాధించారు. ఈ సారి 1,50,000 మెజార్టీ లక్ష్యంగా హరీష్ రావు ఎన్నికల ప్రచారంలోకి రానున్నట్లు తెలుస్తుంది.

ఓటర్ల నమోదు ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలి

- బీఎల్ఓ సమావేశంలో తహసిల్దార్ వెంకట్ రెడ్డి సూచన

నవతెలంగాణ-బెజ్జంకి



రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహించనున్న నేపథ్యంతో మండలంలోని అయా గ్రామాల్లో ఓటర్ల నమోదు ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని తహసిల్దార్ నల్లా వెంకట్ రెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఓటర్ల నమోదు ప్రక్రియపై బీఎల్ఓలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వెంకట్ మాట్లాడారు. 18 ఎండ్లు నిండి అర్హులైన వారందరిని ఓటర్లుగా నమోదు చేయాలని, ఓటర్ల వివరాల్లో తప్పులను సవరించాలన్నారు. నాయిబ్ తహసిల్దార్ పార్థసారథి, ఆర్ఐ రాజయ్య అయా గ్రామాల బీఎల్ఓలు హాజరయ్యారు.

వయో వృద్ధులకు తహసిల్దార్ సన్మానం

ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో తహసిల్దార్ వెంకట్ రెడ్డి పలువురు వయో వృద్ధులను సోమవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించి గౌరవించారు. సమాజంలోని వయో వృద్ధులను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని వెంకట్ రెడ్డి తెలిపారు.

తహసీల్దార్‌ను సన్మానించిన అంగన్వాడీలు

మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకట్‌రెడ్డిని సోమవారం మండలంలోని అయా గ్రామాల అంగన్వాడీ ఉపాధ్యాయులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

గొల్ల కురుమ యాదవుల అభివృద్ధికి పెద్దపీట

నవతెలంగాణ-మర్కుక్



తెలంగాణ ప్రభుత్వం గొల్ల కురుమ యాదవుల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం, వైస్ ఎంపీపీ బాల్ రెడ్డిలు అన్నారు. సోమచారం మండలంలోని ఎరవల్లి గ్రామానికి చెందిన గొల్ల కురుమ యాదవులకు 12 యూనిట్ లను, 20 గొర్రెలు ఒక పొట్టేలు చొప్పున లబ్దిదారులకు ఎంపీటీసీల ఫోరం మర్కుక్ మండలాధ్యక్షులు రాజబోయిన కృష్ణ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ మర్కుక్ మండలాధ్యక్షులు గడ్డం ప్రవీణ్‌తో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాగ్య బిక్షపతి, ఎంపీటీసీ ధనలక్ష్మి కృష్ణ, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కమ్మరి బాల్ రాజు, అఖిల భారత యాదవ మహాసభ మర్కుక్ మండల ఉపాధ్యక్షులు వనం సంతోష్, మండల పశువైద్యాధికారి రమేష్, పశు వైద్య సిబ్బంది మధుర, గోపాలమిత్ర రవి, వార్డు సభ్యులు, భాగ్య శ్రీశైలం, సుజాత యాదగిరి, గీసు రేణుక మల్లేశం, బీ ఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు గౌరమ్మ గారి వెంకట్ రెడ్డి, నాయకులు వెంకట్ రెడ్డి, ఎర్రవల్లి గొల్ల కురుమ యాదవుల సంఘం అధ్యక్షులు, జంగుల్, ఉపాధ్యక్షులు వెంకటేష్, ఆంజనేయులు, మునిరాజ్, కొమురయ్య, వెంకటయ్య,, మహేందర్, కనకయ్య, రాము యాదవులు తదితరులున్నారు.

పార్టీ బలోపేతానికి కార్యకర్తలే కీలకం


- షోలాపూర్ సౌత్ బీజేపీ ఎమ్మెల్యే సుభాష్ చంద్ర దేశ్ముఖ్

నవతెలంగాణ-మిరుదొడ్డి



పార్టీ బలోపేతానికి కార్యకర్తలే కీలకమని షోలాపూర్ సౌత్ బీజేపీ ఎమ్మెల్యే సుభాష్ చంద్ర దేశ్ముఖ్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వచ్చేలా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. మండల కేంద్రంలో ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో షోలాపూర్ ఎమ్మెల్యే సుభాష్ చంద్ర దేశ్ముఖ్ పాల్గొని మాట్లాడారు. బీజేపీకి కార్యకర్తలే బలమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీపై ప్రజలు సుముఖంగా లేరని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాల్సిన బాధ్యత బీజేపీ కార్యకర్తలపై ఉందని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అరాచకాలను ప్రజలకు వివరించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో కుటుంబ పాలన అంతమయ్యేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రజల సొమ్మును కొల్లగొట్టే విధంగా బీఆర్ఎస్ పార్టీ వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఎస్ ఎన్ చారి, మండల అధ్యక్షుడు దేవరాజు, బీజేపీ సీనియర్ నాయకులు మల్లేశం, రోశయ్య, శ్రీనివాస్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.

టికెట్ల కేటాయింపుతో బీఆర్ఎస్ నేతల సంబురాలు









నవతెలంగాణ-తొగుట: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో దుబ్బాక ఎమ్మెల్యే గా కొత్త ప్రభాకర్ రెడ్డి ఘన విజయం సాధించడం ఖాయమని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. సోమవారం బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి సీఎం కేసీఆర్ అవకాశం ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తొగుటలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి సంబురాలు చేసుకున్నారు. కొత్త ప్రభాకర్ రెడ్డికి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్, మంత్రివర్యులు తన్నీరు హరీశ్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా హబ్సిపూర్‌కు ర్యాలీగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కంకణాల నర్సింహులు,రైతు బంధు మండల అధ్యక్షుడు బోధనం కనకయ్య,కో అప్షన్ సభ్యులు ఎండీ కలీమోద్దీన్, ఎంపీటీసీలు వేల్పుల స్వామి, మాజీ మండల అధ్యక్షులు కుంబాల శ్రీనివాస్,సిలి వేరి మల్లారెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బక్క కనకయ్య,సొసైటీ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి, మండల యూత్ అధ్యక్షుడు మాదాసు అరుణ్ కుమార్, నాయకులు సుతారి రమేష్,పబ్బతి శ్రీని వాస్ రెడ్డి,చంద్రారెడ్డి, కొమ్ము కిషన్,పులిగారి శివ య్య,గొడుగు ఐలయ్య, మంగ యాదగిరి తదితరు లు పాల్గొన్నారు .

నవతెలంగాణ-గజ్వేల్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు గజ్వేల్ నుంచే మూడోసారి పోటీ చేస్తున్నడంతో స్థానిక భారత రాష్ట్ర సమితి నాయకులు బాణాసంచాలు పేల్చి సంబరాలు నిర్వహించుకున్నారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కార్యకర్తలు నాయకులు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ గజ్వేల్ అసెంబ్లీ నుండి ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ చేస్తుండడంతో లక్ష మెజార్టీతో గెలిపిస్తామన్నారు. అభివృద్ధియే ప్రధానంగా సీఎం కేసీఆర్ గజ్వేల్‌లో మళ్ళీ నిలబడ్డారని గజ్వేల్ నియోజకవర్గం ప్రజలు అండదండలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మల్లేశం, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్: జగదేవపూర్ మండల కేంద్రంలో గల స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం టపాకాయలు పేల్చి సంబరాలు చేసుకున్నారు. మూడోసారి గజ్వేల్ నియోజకవర్గం నుంచి కేసీఆర్ ముచ్చటగ పోటీ చేయడం శుభాసూచమన్నారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. గజ్వేల్ నియోజకవర్గం మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి చెందిందని ప్రతీ కార్యకర్త గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధిని చూస్తున్నారన్నారు. అంతేకాకుండా సిద్దిపేట నుంచి హరీష్ రావు కూడా భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమన్నారు.సిద్దిపేట, గజ్వేల్‌లో మళ్ళీ విజయం సాధించడం ఖాయమన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట: ఎమ్మెల్యే సతీష్ కుమార్‌కు మూడోసారి టికెట్ కేటాయించిన సందర్భంగా అక్కన్నపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెసరి సాంబరాజు ఆధ్వర్యంలో సోమవారం టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మి బీలు నాయక్, జడ్పీటీసీ భూక్యా మంగా, మార్కెట్ చైర్మన్ రజిని తిరుపతిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ అశోక్ బాబు, ఎంపీటీసీలు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం పూజల హరికృష్ణ దరఖాస్తు



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ నుంచి పోటీ చేయడానికి తనకు అవకాశం ఇవ్వాలని కోరుతూ గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకున్నట్లు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పూజల హరికృష్ణ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ శ్రేణులు, తన అనుచరులతో కలిసి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుర్రం అంజిరెడ్డి, గౌటి బాపేష్, ధోంతిరెడ్డి పాపిపాల్ రెడ్డి, రాజేశం గౌడ్, కనకయ్య, యాదగిరి, మహేందర్ రెడ్డి, పద్మారెడ్డి, పూజ రాజు, దుర్గం రాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండల్ గిరిపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ టి లక్ష్మణ్ 77 జన్మదినం సందర్భంగా 88 బుక్కులు, పుస్తకాలు గ్లాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ లక్ష్మణ్ మాట్లాడుతూ ట్రస్టు ద్వారా ప్రభుత్వ పాఠశాలలో రాబోయే రోజుల్లో పలు సేవ కార్యక్రమాలు విస్తృతంగా చేపడతామని చెబుతూ విద్యార్థిని విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. కార్యక్రమంలో కోశాధికారి టి దుర్గాప్రసాద్ సెక్రెటరీ టి మధుసూదన్ సభ్యులు ఆడేపు వెంకటలక్ష్మి కే. సరోజినీ దేవి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లం రాజయ్య ఉపాధ్యాయురాళ్లు గ్రామ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి విద్యా కమిటీ చైర్మన్ రాజు పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

హైదరాబాద్ తరలిన ఉపాధ్యాయులు



నవతెలంగాణ-సిద్దిపేట: హైదరాబాద్‌లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా ధర్నా కార్యక్రమానికి జిల్లా నుంచి ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్తున్నట్లు తపస్ జిల్లా అధ్యక్షులు ఊడెం రఘు వర్ధన్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారం కోసం హైదరాబాదులో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మురళీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

- మొక్కలు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

నవతెలంగాణ -గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో హరితహారంలో భాగంగా సోమవారం మున్సిపల్ చైర్మన్ .రాజమౌళి ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణకు చెట్లు దోహదపడతాయని చెట్టు అమ్మ వంటిదని సీఎం కేసీఆర్ మానస పుత్రిక హరితహారంతో తెలంగాణలో విప్లవాత్మక మార్పు వచ్చి హరిత తెలంగాణగా మార్పు చెందుతూ సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు కుంటలు వాగులు జల కళతో కళకళ లాడుతున్నాయన్నారు. రైతులు సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతో హరిత హారంలో విరివిగా చెట్లు పెంచే విధంగా హరిత హారాన్ని విస్తృతంగా నిర్వహించడం వల్ల తెలంగాణలో ఎక్కడ చూసిన పచ్చని చెట్లు దర్శనం ఇస్తున్నాయన్నారు. మానవాళికి చెట్లు ఎంతో ఉపయోగకరమని ప్రతి ఒక్కరూ చెట్లు నాటి వాటిని రక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విద్యాధర్, వైస్ చైర్మన్ జకీ ఉద్దీన్, పాలకవర్గ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరా, నాయకులు, నర్సింగరావు, అమరేందర్ రావు, బీఆర్ఎస్ యువ నాయకుడు సంతోష్, బీఆర్ఎస్ కార్యకర్తలు, వార్డ్ అధ్యక్షులు, మున్సిపల్ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

నవతెలంగాణ-నంగునూరు

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే దేశం పురోగతి సాధిస్తుందని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం నంగునూరు మండల కేంద్రంలోని మండల మహిళ సమైక్య ఆధ్వర్యంలో నిర్వహించిన 14వ వార్షిక మహాసభకు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కుటుంబం అభివృద్ధి చెందాలంటే ఇంట్లో మహిళ కృషి ఎంతో ఉంటుందన్నారు. గ్రామ సంఘ భవనాలు లేని అప్పలాయచెరువు, నాగరాజు పల్లి గ్రామాలలో ఈ ఆరు నెలల్లో మంజూరు చేయించి పూర్తి చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రులను వినియోగించుకోవాలని సూచించారు. మంత్రి హరీష్ రావు కృషితో గట్ల మల్యాల గ్రామంలో కూడా పిహెచ్సీ సెంటర్‌ను ఏర్పాటు చేసుకుంటున్నామన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మండల సమైక్య కార్యాలయంలో శాలువాలు కప్పి సన్మానించారు. అదేవిధంగా మండలంలో ఉత్తమ వివోలుగా ఎంపికైన అప్పలాయ చెరువు, సిద్ధన్నపేట, అక్కెనపల్లి, భాష గూడెం, దర్గపల్లి గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు శాలువాలతో సన్మానించి అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ఆంజనేయులు, సీసీలు లింగం, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, మల్లేశం, సాయిలు, అకౌంటెంట్ బాలరాజ్, కంప్యూటర్ ఆపరేటర్ ముజామిల్, మండల సమైఖ్య ఆఫీస్ బేరర్స్ భాగ్యలక్ష్మి, నిర్మల, జ్యోతి, సరిత, లక్ష్మి, వివిధ గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



మైనంపల్లి దిష్టిబొమ్మ దహనం చేసిన బీఆర్ఎస్ శ్రేణులు

- హరీశ్ రావు పై విమర్శలు చేస్తే సహించేది లేదు

నవతెలంగాణ - సిద్దిపేట

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు తన కుటుంబీకులని నిరంతరం ప్రజల గురించి ఆలోచించే రాష్ట్ర మంత్రి హరీష్ రావుపై మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు విమర్శలు చేయడం సరికాదని బీఆర్ఎస్ కౌన్సిలర్లు సద్ది నాగరాజు రెడ్డి, కెమ్మసారం ప్రవీణ్ కుమార్, సాయన్నగారి సుందర్‌లు మండిపడ్డారు. మంత్రి హరీష్ రావుపై మైనంపల్లి హనుమంతరావు చేసిన విమర్శలకు నిరసనగా సోమవారం గణేష్ నగర్‌లో మైనంపల్లి దిష్టిబొమ్మను వారు దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వంత పార్టీలో ఉంటూ విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. మెదక్ ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు మైనంపల్లి ఏం అభివృద్ధి చేశాడని ప్రశ్నించారు. ప్రజలను మోసం చేసే నైజం ఆయనదని, ప్రజలు నిన్ను రాజకీయంగా బొంద పెడతారన్నారు. మంత్రి హరీష్ రావుకు రాజకీయంగా ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే విమర్శలకు పాల్పడ్డారని మండిపడ్డారు. ఇక ముందు ఇలాంటి విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పోశం గారి సత్తిరెడ్డి, బొంగు రాజేందర్ రెడ్డి, మాడూరి కిట్టు, లిఖిత్, వీరుగౌడ్, భాస్కర్, మల్లారెడ్డి, శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



రసం పీల్చే పురుగులపై జాగ్రత్తలు తీసుకోవాలి

- ఏడీఏ వసంత సుగుణ

నవతెలంగాణ-చేగుంట

పత్తి పంట సాగులో వర్షాకాలం రసం పీల్చే పురుగులు, పచ్చ దోమ ఉధృతిని గమనించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రామాయంపేట ఏడిఏ వసంత సుగుణ అన్నారు. చేగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో రైతులు భూమయ్య, మల్లేశం, బాలయ్యల పత్తి పంటను రామాయంపేట ఏడీఏ వసంత సుగుణ సోమవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తి పంటలో కలుపు తీసుకోవడం వల్ల పంటకి గాలి వెలుతురు సోకి మట్టి గుల్లగా అవడం వల్ల బాగా పెరిగి ఎక్కువ కొమ్మలు వస్తాయన్నారు. దిగుబడి కూడా ఎక్కువగా వస్తుందని తెలిపారు. పత్తి పంటలో రసం పీల్చే పురుగులు అయిన పచ్చ దోమ ఉధ్రుతిని గమనించాలన్నారు. ఈ పురుగు నివారణకు తొలి దశలో విచ్చలవిడిగా రసాయన మందులను పిచికారి చేయకుండా కాండానికి మందు పూసే పద్ధతిని పాటించాలన్నారు. 30, 45 రోజులలో మోనోక్రోటోఫాస్, నీరు 1:4 నిష్పత్తిలో పోయాలని, అలాగే మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా ఫిప్రోనిల్ 2 మి.లీ. లేదా ఎసిటామిప్రిడ్ 0.2 గ్రా. లేదా ఎసిఫేట్ 75 యస్పి 1.5గ్రా. లేదా ఫ్లోనికామిడ్ 0.3 గ్రా. లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.25 మి.లీ. లేదా డైఫెన్ థయూరాన్ 1.25 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శోభారాణి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



చౌక ధరలకు ఆర్టీసీ అద్దె బస్సులు

నవతెలంగాణ- సిద్దిపేట

ప్రస్తుతం పెండ్లిలు, శుభకార్యాల సీజన్ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కీలక నిర్ణయం తీసుకుందని, శుభ కార్యాల సమయంలో ప్రజలు ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశంతో అన్ని రకాల అద్దె బస్సులపై సెక్యూరిటీ డిపాజిట్ లేకుండా ప్రైవేటు వాహనాల కంటే తక్కువ ధరకే సంస్థ అద్దె బస్సులు ఇస్తుందని సిద్దిపేట డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ శుభ కార్యాలకు, పెళ్లిళ్లకు తమ అద్దె బస్సులు సుశిక్షులైన డ్రైవర్లచే నడపబడునని, అద్దె బస్సులు వినియోగించుకొని ఆర్టీసీని ప్రోత్సహించాలని ప్రజలను కోరారు.

కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

- ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్

మెదక్‌లో ఈ నెల 23న నిర్వహించనున్న సీఎం కేసీఆర్ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మెదక్, హవేలిఘనపూర్ మండలాలకు చెందిన నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండగ వాతావరణంలో సీఎం సభ నిర్వహించుకోవాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు.105 అసెంబ్లీ స్థానాలు గెలుపొంది మరోసారి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలతో మరోసారి ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి అవకాశం లభించిందన్నారు. మెదక్ అభ్యర్థిగా మరోసారి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, మెదక్, హవేళిఘనాపూర్ మండలాల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, మెదక్ పిఏసిఎస్ చైర్మన్ సిహెచ్ హనుమంత్ రెడ్డి, హవేళిఘనాపూర్, మెదక్ మండలాల సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



అత్యుత్తమ అభ్యాస వాతావరణాన్ని అందిస్తున్న బీవీఆర్ఐటీ



నవతెలంగాణ-నర్సాపూర్:

నర్సాపూర్ పట్టణంలోని బీవీఆర్ఐటీ కళాశాల విద్యార్థులకు అత్యున్నత అభ్యాస వాతావరణాన్ని అందిస్తున్నామని .కళాశాల వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్, విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి ఆదిత్య విస్సం పేర్కొన్నారు. సోమవారం నర్సాపూర్ పట్టణ సమీపంలోని స్థానిక బీవీఆర్ఐటీ కళాశాలలో నూతన విద్యార్థుల పరిచయ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్, విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి ఆదిత్య విస్సంలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన విద్యార్థులనుద్దేశించి వారు మాట్లాడుతూ నూతన విద్యార్థులు తమ విద్య గమ్యస్థానాన్ని బీవీఆర్ఐటీ కళాశాలను ఎంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. తమ కళాశాలలో అత్యుత్తమ సదుపాయాలు ఉన్నాయని వారు గుర్తు చేశారు. బీవీఆర్ఐటీ కళాశాలను ఎంచుకున్నందుకు విద్యార్థులను తల్లిదండ్రులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో థౌసెండ్స్ లక్ష్మి ప్రసాద్, డీజీఎం కాంతారావు, కళాశాల ప్రిన్సిపాల్ సంజయ్ దుబే, మేనేజర్ బాపిరాజు, ఏవో సురేష్, అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ప్రారంభం

నవతెలంగాణ-వెల్దుర్తి : భ్రమరాంబ కేతమ్మ మల్లికార్జున ఆంజనేయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం మండల పరిధి , లోని శరీర గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో ఘనం గా నిర్వహించనున్నారు. స్వస్తిశ్రీ శోభకృత్ నామ సంవత్సర నిజ శ్రావణ శుక్ల పంచమి సోమవారం 21 నుంచి 23 వరకు యంత్ర మూర్తి ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆలయ కమిటీ నిర్వాహకులు మల్లికార్జున యాదవ్ సంఘ సభ్యులు తెలిపారు సోమవారం విగ్రహాల ప్రధాన వీధుల గుండా ఊరేగింపు ఆలయ ప్రవేశం ప్రార్థన శ్రీ విఘ్నేశ్వర పూజ స్వస్తి వాచనం రుత్వికరణం అగ్ని ప్రతిష్ఠ దేవతా స్థాపన అఖండ దీపస్థాపన జలాధివాసం ముఖ్యదేవత అవనం షాడోపో ప్రచార పూజ తీర్థ ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలను వైదిక నిర్వాహకులు యామవరం వెంకటేశ్వర శర్మ పౌరోహిత్య నిర్వహణ పెంటయ్య శర్మ మంత్రోత్సవాల మధ్య కార్యక్రమాలు నిర్వహించారు.

సరదా ఈత ప్రాణం తీసింది



చేతికి వచ్చిన కొడుకు శవమై తేలాడు

నవతెలంగాణ-వెల్దుర్తి

ఇద్దరు స్నేహితులతో కలిసి ఆదివారం కావడంతో మధ్యాహ్నం సరదాగా ఈత కొట్టేందుకు వెళ్లిన ముగ్గురిలో ఒక్కడు ఈత రాక నీటిలో మునిగి మృత్యువాత పడ్డ సంఘటన మాసాయిపేట మండలం బొమ్మరం గ్రామంలో చోటు చేసుకుంది. బొమ్మారం గ్రామానికి చెందిన మట్టెల సందీప్ (16) ఆదివారం ఇద్దరు స్నేహితులు మట్టెల నాగరాజు, మట్టెల శ్రీకాంత్‌లతో కలిసి ఆదివారం ఈతకు వెళ్లారు సందీప్ రాత్రి ఇంటికి రాకపోవడంతో అనుమానంతో తల్లిదండ్రులు రేణుక, కృష్ణలు వెతకడం ప్రారంభించారు. ఎంతకు జాడ తెలియరాలేదు. రాత్రి 11:30కు కొప్పులపల్లి గ్రామస్తులు తెలిపిన వివరాలు ముగ్గురు కలిసి ప్రాజెక్టు వైపు వెళ్లారని సమాచారం ఇవ్వడంతో నాగరాజు, శ్రీకాంతులను ప్రశ్నించారు. అర్ధ రాత్రి 12 గంటలకు నాగరాజు శ్రీకాంత్ ఇద్దరు తాము ప్రాజెక్టు వద్దకు వెళ్ళింది నిజమేనని సందీప్ ప్రమాదవశాత్తు నీటిలో మునిగి పోయాడని సమాచారం ఇచ్చారు. దీంతో సోమ వారం ఉదయం గజ ఈతగాళ్లతో వెతకగా మత్తడికి సమీపంలో సందీప్ మృతదేహం లభ్యమైంది. నాగరాజు, శ్రీకాంత్ ఇద్దరు కలిసి సందీప్‌ను హత్య చేశారని సందీప్ కుటుంబ సభ్యులు ఆరోపి స్తున్నారు. ఎస్సై మధుసూదన్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని సంఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం సందీప్ మృతదేహాన్ని తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

హుస్నాబాద్‌లో మూడోసారి ఎగిరేది గులాబీ జెండానే



సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ లో మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొంది హుస్నాబాద్ గడ్డపై ఎగిరేది గులాబీ జెండానేనని ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలకు మొదటి లీస్టులో హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించినందుకు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే రానున్న ఎన్నికలలో గెలిపిస్తాయన్నారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో మూడోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తానని తెలిపారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి దిశలో నడిపిస్తున్నానని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ భారీ మెజారిటీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తంచేశారు.

పాము, పుట్ట చిత్రాన్ని ఆవాలతో చిత్రించి



భక్తిని చాటుకున్న రామకోటి రామరాజు

నవ తెలంగాణ -గజ్వేల్

హిందువుల పవిత్రమైన నాగుల పంచమిని పురస్కరించుకుని వినూతనంగా అవాలతో నాగ దేవత భారీ చిత్రాన్ని చిత్రించి సోమవారం రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు చిత్రీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రావణ మాసం సోమవారం రావడం శ్రేష్ఠమైనది. మహిళలు అందరు ఉదయమే భక్తి శ్రద్ధలతో పుట్టకు పాలు పోసి మొక్కులు తీర్చుకుంటారు. ఆవాలను ఉపయోగించి నాగదేవత, పాలుపోసే పుట్టచిత్రాన్ని చిత్రించి తన భక్తిని చాటుకున్నాడు.

నేడు పంచాయతీ భవనం ప్రారంభం



నవ తెలంగాణ- దౌల్తాబాద్

దశాబ్ది కాలం తర్వాత నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభిస్తున్నామని స్థానిక సర్పంచ్ బానోత్ దేవి యాదగిరి సోమవారం తెలిపారు. తమ గ్రామపంచాయతీ మామ షాపూర్ నుంచి విభజన జరిగి దశబ్ద కాలం ముగిసినా ప్రారంభోత్సవానికి నోచుకోకపవడంతో స్థానిక ఎమ్మెల్యే రఘునందన్ రావు చరవతో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి దుబ్బాక ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరవుతారని ఆమె తెలిపారు. అదే మాదిరిగా మండల ప్రజా ప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

అక్కన్నపేటలో అభివృద్ధి పనులు



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు సోమవారం ఎమ్మెల్యే ఓడితేల సతీష్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మల్లంపల్లి క్రాస్ రోడ్డు, పోతారం (ఎస్) బీటి రోడ్డు, అక్కన్నపేట నుంచి రామవరం వరకు బీటి రోడ్డు రెన్యూవల్ కు శంకుస్థాపన చేసారు. అలాగే గొల్లపల్లి, మంచినీళ్ల బండా, పెద్ద తండా, చౌటపల్లి, గుబ్బడి, గొల్లకుంట, మసిరెడ్డి తండా గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీ భవనాలకు సంబంధించి భూమిపూజ చేసారు. అనంతరం రామవరం, మల్లంపల్లి, రేగొండ గ్రామాల్లో సబిస్టేషన్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఓడితెల సతీష్ కూమార్ మాట్లాడుతూ మండలంలో రూ.21.75 లక్షలు నిధులతో అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. మరోసారి కేసిఆర్ బీఆర్ ఎస్ సీటు కేటాయించడం ఆనందదాయకమని అన్నారు. మూడోసారి భారీ మెజారిటీతో గెలిచి మరిన్ని అభివృద్ధి పనులు చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీ బిల్లు నాయక్, జడ్పీటీసీ భూక్య మంగా శ్రీనివాస్, మార్కెట్ చెర్మన్ రజిని తిరుపతి రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పెసరి సాంబరాజు, మాజీ మార్కెట్ చేర్మన్ అశోక్ బాబు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

హరీష్ రావుపై మైనంపల్లి వ్యాఖ్యలు శోచనీయం



నవతెలంగాణ-తొగుట

తెలంగాణ ఉద్యమ నాయకులు, మంత్రి తన్నీరు హరీశ్ రావు మీద మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి తీవ్రంగా ఖండించారు. మొదటి నుంచి తెలంగాణ ఉద్యమానికి వ్యతిరేకంగా, ఉద్యమ ద్రోహిగా మైనంపల్లి పనిచేశాడని ఆయన గుర్తుచేశారు. 2014లో టీడీపీలో ఎమ్మెల్యే టిక్కెట్ రాకపోవడంతో, కాంగ్రెస్ పార్టీలో చేరాడని, కాంగ్రెస్‌లో సైతం టిక్కెట్ రాకపోవడంతో టీఆర్ఎస్‌లో చేరాడని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీలో ఉంటూ, సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో ఎమ్మెల్సీగా, జిహెచ్ఎంసి బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులుగా, రెండు మార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై, నేడు మంత్రి హరీశ్ రావు మీద విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. మైనంపల్లిపై పార్టీ పరంగా క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

నవ తెలంగాణ-గజ్వేల్



తెలంగాణ ఉద్యమ కాలం నుంచి ఒక క్రమశిక్షణ గల కార్యకర్తగా కేసిఆర్ ఆదేశానుసారం పనిచేసే నాయకుడు హరీష్ రావుపై మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు వ్యాఖ్యలు చేయడం శోచనీయమని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. సోమవారం గజ్వేల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసిఆర్ ఇచ్చిన ప్రతి టాస్క్‌ను అత్యంత నిబద్ధతతో నిజాయితీగా అమలుచేసే నిఖార్సైన నాయకుడు హరీష్ రావు అమలు చేస్తారన్నారు . మెదక్ నియోజకవర్గంలో కూడా తెలంగాణ ఉద్యమ కాలం నుంచి పనిచేస్తున్న పద్మా దేవేందర్ రెడ్డి కి ముఖ్యమంత్రి కేసిఆర్ మరోసారి అవకాశం కల్పిస్తే జీర్ణించుకోలేని మైనంపల్లి హరీష్ రావు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడని అన్నారు.ఒక్కసారి గతం గుర్తు చేసుకుంటే బాగుంటుందన్నారు. ఉద్యమంలో అనేకసార్లు జైలుకు వెళ్లి కేసిఆర్ నాయకత్వంలో ప్రజల మద్దతుతో ఎదిగిన నాయకుడు హరీష్ రావు అన్నారు.కొడుకు రాజకీయ ప్రవేశం కోసం అవాకులు చెవాకులు పేలితే మైనంపల్లి రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుందన్నారు. ఇప్పటికైనా తన వ్యాఖ్యలు ఉపసంహరించుకొని భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



బేషరతుగా క్షమాపణలు చెప్పాలి

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుపై మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు వ్యాఖ్యలు విడ్డూరమని బీఆర్ఎస్ నాయకులు నర్సింగరావు, మల్లేశం గౌడ్, ఉమర్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సూచించిన విధంగా మంత్రి హరీష్ రావు ముందుకు సాగుతారని వారు తెలిపారు. ఉద్యమంలో కీలకంగా పనిచేసిన మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి కి మరోసారి అవకాశం ఇవ్వడం పట్ల మైనంపల్లి హనుమంతరావు వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. మంత్రి హరీష్ రావుకు వెంటనే క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బాకీ స్వామి, నవాజ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు









నవ తెలంగాణ-నిజాంపేట

మండల వ్యాప్తంగా నాగుల పంచమి వేడుకలు మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు సోమవారం నిజాంపేట మండల కేంద్రంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఉదయం నుంచే మహిళలు అక్కడి చేరుకొని పుట్టలో పాలు పోసి నాగదేవతకు మహిళలు అభిషేకాలు నిర్వహించి నైవేధ్యాలు సమర్పించారు. పుట్టలో పోసిన పాలను తోడబుట్టిన అన్నదమ్ములకు కళ్ళకు కడిగితే మంచి జరుగుతుందని పూర్వకాలం నుంచి వస్తున్న ఆనవాయితీగా భావిస్తారు. ఈ సందర్భంగా ఎంపిటిసి లహరి రెడ్డి మాట్లాడుతూ నాగుల పంచమి సందర్భంగా ఎల్లమ్మ ఆలయం వద్దకు మహిళలు భక్తిశ్రద్ధలతో పుట్టలో పాలు పోస్తారని. మండల గ్రామ ప్రజలకు నాగుల పంచమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, మహిళలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంతో పాటు మండలంలోని గ్రామాలలో శ్రావణ మాసం సందర్భంగా సోమవారం హుస్నాబాద్‌లోని శివాలయం దగ్గర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పుట్టకు పాలు పోసి పూజలు చేశారు. అత్యంత భక్తిశ్రద్ధలతో మహిళలు పుట్ట వద్దకు పాయసం, జాజి, సంపెంగ,,గన్నేరు,,వంటి పుష్పాలతో నాగ ప్రతిమకు పంచామృతంలో కలిపి పుట్టలో పోశారు. మరకత లింగేశ్వర ఆలయంలో భక్తులు దేవుని దర్శనం కోసం భారీగా బారులు తీరారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత, కౌన్సిలర్ చిత్తారి పద్మ, మహిళలతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు .

నవ తెలంగాణ -దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్‌తో పాటు అప్పాయిపల్లి సూరంపల్లి దొమ్మట ఉప్పరపల్లి దీపాయంపల్లి బందారం అప్పాయిపల్లి మధురై గ్రామాలలో శ్రావణమాసం పురస్కరించుకొని సోమవారం నాగ పంచమి సందర్భంగా స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవాలయం, ఎల్లమ్మ, పోచమ్మ దేవాలయాల గల పుట్ట వద్ద నాగుల పంచమి సందర్భంగా మహిళలు పాలు పోసి పూజలు ప్రత్యేక పూజలు చేశారు.

నవ తెలంగాణ-మిరు దొడ్డి

మిరుదొడ్డి మండల వ్యాప్తంగా ఘనంగా నాగుల పంచమి పండుగను జరుపుకున్నారు. నాగుల పంచమి పురస్కరించుకొని మహిళలు పెద్ద సంఖ్యలో దేవాలయ వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పాముల పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుండి మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయాల వద్దకు వెళ్లడంతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఎల్లమ్మ దేవాలయాల వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో వెళ్లి పుట్టలలో పాలు పోసి ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి సంవత్సరం నాగుల పంచమి రోజున పాలు పోసి మొక్కులు చెల్లించుకోవడం ద్వారా సుఖసంతోషాలు వెల్లివిరుస్తున్నాయని తెలిపారు. నాగదేవత అమ్మవారి కరుణ కటాక్షాలు ఉండాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం నాగుల పంచమి రోజున పూజలు చేస్తున్నామని తెలియజేశారు.

సీఆర్‌పీఎఫ్ జీడీ కానిస్టేబుల్‌గా గజ్వేల్ విద్యార్థి ఎంపిక




నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలుర హబ్ లో బీకాం పూర్తి చేసిన సందీప్ కుమార్ యస్ యస్ సీ సిఆర్పియఫ్ జనరల్ డ్యూటీ కానిస్టేబుల్‌గా ఎంపిక కావడం సంతోషకరమని కాలేజీ ఇంచార్జ్ ప్రిన్సిపల్ గణపతి రావు అన్నారు. సోమవారం సందీప్ కుమార్ ని కాలేజ్ సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటికాల పల్లి గ్రామానికి చెందిన జెర్రీ పోతుల సందీప్ తన ప్రాథమిక విద్యని ఇటికాల పల్లిలో పూర్తిచేసారన్నారు. ఉన్నత విద్యను బచ్చునపేట మోడల్ స్కూల్లో చదివి, గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం డిగ్రీ పూర్తి చేసరన్నారు. అంతేకాకుండా కళాశాలలో యన్ సీ సీ లో జూనియర్ అండర్ ఆఫీసర్ గా ' సీ ' సర్టిఫికేట్ ను పొందడం జరిగిందన్నారు. కళాశాల లో యన్ సీ సీ విభాగం మొదటి బ్యాచ్ నుండే సందీప్ పారా మిలిటరీ ఫోర్స్ కి సెలెక్ట్ కావడం సంతోషంగా ఉందన్నారు. మిగిలిన విద్యార్థులు సందీప్‌ను ఆదర్శంగా తీసుకోని వారి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థుల పట్ల ఎంతో శ్రమించి వారిలోని ప్రతిభను వెలికి తీయడంలో యన్ సీ సీ ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ భవాని కృషి ఎంతో ఉందన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు కాంగ్రెస్ అండగా ఉంది


కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్దెల రాజేశం



నవ తెలంగాణ-మిరుదొడ్డి

పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్దెల రాజేశం అన్నారు. సోమవారం మిరు దొడ్డి మండలం కొండాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ వేశారు. గ్రామ అధ్యక్షుడిగా ఎర్రోళ్ల రాజు, ఉపాధ్యక్షుడు చిగురి సతీష్, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ జిగిరి ప్రశాంత్,లకు మిరు దొడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మద్దెల రాజేశం, ఉపాధ్యక్షు డు హర్షద్ నియామక పత్రాలను అందజేశారు... కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని దుబ్బాక నియోజకవర్గంలో చెరుకు శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలియజేశారు.

నూతన బస్‌ను ప్రారంభించిన సర్పంచ్ భాను ప్రకాష్ రావు



నవతెలంగాణ-జగదేవపూర్

తిగుల్ నుంచి గజ్వేల్‌కు వెళ్లే విద్యార్థుల సౌకర్యం కోసం బస్సును ప్రారంభించాలని ఆదివారం డిపో మేనేజర్‌ను కోరగా సర్పంచ్ భాను ప్రకాష్ రావు, గ్రామస్తుల కోరిక మేరకు సోమవారం గ్రామంలో బస్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ గ్రామం నుంచి పై చదువులకు వెళ్ళే విద్యార్థుల అవసరం కోసం ఉదయం 8.00 గంటలకు తిగుల్ నుండి గజ్వేల్‌కు సాయంత్రం 5.00నిమిషాలకు గజ్వేల్ నుంచి తిగుల్‌కి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు శ్రీరాం రెడ్డి, నర్సింహా రెడ్డి, వెంకటరెడ్డి, దశరథ, సిద్ధులు, రాములు, రవీందర్ రెడ్డి, రవి, తదితరులు పాల్గన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన సోలిపేట



నవ తెలంగాణ- దౌల్తాబాద్

మండలంలోని దొమ్మట గ్రామానికి చెందిన లింగయ్య ప్రమాదవశాతు ట్రాక్టర్ ప్రమాదం జరిగి గాయపడి చికిత్స పొందు తున్నారు. ఈ విషయం తెలుసుకొని దిగంగత దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి తనయుడు సోలిపేట సతీష్ రెడ్డి ఆర్‌విఎం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అదేమాదిరిగా రాయపోల్ జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి వాళ్ల తాత అయినా మెదక్ జిల్లా చేగుంట మండల పరిధిలోని కన్యారం గ్రామానికి చెందిన పట్నం సత్తయ్య పరామర్శించినరు. వారితో పాటు రాయపోల్ జెడ్పీటీసీ యాదగిరి, యూత్ అధ్యక్షులు నర్ర రాజేందర్, టెంకంపేట మాజీ సర్పంచ్ నర్సింలు, ఆంజనేయులు, తిరుపతి, కిషన్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

తహశీల్దార్‌ను సన్మానించిన డీలర్ల సంఘం నాయకులు



నవతెలంగాణ-జగదేవపూర్/ప్రజ్ఞాపూర్

ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జగదేవపూర్ తహసిల్దార్ శ్రావణ్ కుమార్‌ను మండల రేషన్ డీలర్ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం స్థానిక తహ శీల్దార్ కార్యాలయంలో శాలువతో ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్లతో తహశీల్దార్ మండల పరిధిలోని గ్రామాల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరగాలని సూచించారు. ప్రతి లబ్ధిదారునికి సరుకులు సకాలంలో అందుతున్నాయా? లేవా అని? ఆరా తీశారు. ఈపాస్ విధానంతో అవకతవకలకు తావు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టమైన చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. ప్రతి రేషన్ డీలర్ ప్రజా పంపిణీ వ్యవస్థలో గతంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొనే వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్ల పట్ల అపోహలు పోగొట్టే ప్రక్రియలో ఈపాస్ విధానాన్ని అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు చెక్కల రమేష్, కార్యదర్శి అన్నపూర్ణ నర్సింలు, సీనియర్ డీలర్ మునీర్,కోశాధికారి ఏడపల్లి దయాకర్ సత్యం,రాజీ రెడ్డి,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

యాదగిరి పిల్లల సంరక్షణ ప్రభుత్వానిదే

ఐసీడీసి ప్రాజెక్ట్ అధికారి చంద్రకళ

నవ తెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధిలోని ఇందుప్రియాల్ గ్రామానికి చెందిన దొడ్డి యాదగిరి ఆగస్టు 18వ తేదీన రాత్రి చనిపోయాడు. గ్రామ సర్పంచ్ సూరంపల్లిశ్యామల కుమార్ తెలిపిన వివరాల ప్రకారంగా సోమవారం దుబ్బాక సిడిపిఒ చంద్రకళ ,ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ , బాలల సంరక్షణ విభాగం కౌన్సిలర్ నర్సింలు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ముగ్గురు పిల్లల యోగక్షేమాలు పూర్తిగా ప్రభుత్వమే తీసుకోవడం జరుగుతుందన్నారు. మృతుడు యాదగిరి ముగ్గురు కూతుర్లు గ్రామంలోనే శిరీష 13 సంవత్సరాలు ప్రస్తుతం జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతుంది, రెండో కూతురు రిషిక 5 వ తరగతి చదువుతుంది ,మూడో కూతురు శ్రీవాణి 7 సంవత్సరాలు ప్రస్తుతం 2వ తరగతి చదువుతుంది.



తండ్రి చనిపోవడంతో ఈ ముగ్గురు పిల్లలు అనాధలుగా మారారు. 2021లో అనారోగ్యంతో తల్లి చనిపోయింది తల్లి చనిపోయిన తర్వాత నెల రోజుల్లో పిల్లల నానమ్మ చనిపోవడం బాధాకరమన్నారు. ఇప్పుడు తండ్రి చనిపోవడంతో ముగ్గురు పిల్లలు అనాధలుగా మారారు. ఈ ముగ్గురు పిల్లలను ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని వారు తెలిపారు.

కాంగ్రెస్ పాలనలోనే పేద ప్రజలకు భరోసా

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పెట సుధాకర్

నవ తెలంగాణ-రాయపోల్

దేశంలో కాంగ్రెస్ పాలనలోనే పేద ప్రజలందరూ బతుకుపై భరోసాతో జీవించారని కాంగ్రెస్ సంక్షేమ అభివృద్ధి పథకాలు గ్రామస్థాయిలో పేద ప్రజలకు కూడా అందించడం జరిగిందని రాయపోల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పెట సుధాకర్ అన్నారు. సోమవారం రాయపోల్ మండలం రాంసాగర్, ముంగిస్ పల్లి గ్రామాలలో గ్రామ కమిటీలు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెఱుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసి, పూర్వ వైభవం తీసుకువచ్చి అధికారంలోకి రావడం లక్ష్యంగా కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. దేశంలో బడుగు బలహీన వర్గాలు కోసం ఎన్నో విప్లవాత్మకమైన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. మళ్లీ అలాంటి సంక్షేమ పాలన తీసుకురావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని పేర్కొన్నారు. రాంసాగర్ కాంగ్రెస్ కమిటీ గ్రామ అధ్యక్షులు జగ్గొల్ల సురేష్,



ఉపాధ్యక్షులు బొమ్మ శ్రీను, ముంగజ్ పల్లి అధ్యక్షులు కొనింటి రాజు, ఉపాధ్యక్షులు మొదురి యాదగిరిలను ఏకగ్రీవంగా అనుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూపతి రావు,నాయకులు దయాకర్,కిష్టారెడ్డి, ఇప్ప మల్లేశం, ముత్యంరెడ్డి, యాధి రెడ్డి,ప్రభు,స్వామి, కృష్ణ, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి ఘన స్వాగతం

నవతెలంగాణ - మెదక్

మెదక్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పద్మాదేవేందర్ రెడ్డి పేరును ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడంతో నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అభ్యర్థుల ప్రకటన అనంతరం హైదరాబాదు నుంచి మెదక్ క్యాంప్ కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యే కు నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. పూలమాలలు శాలువాలతో సన్మానించి మిఠాయి తినిపించారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు:

పాపన్నపేట మండల పరిధిలోని కొంపల్లికి చెందిన 100 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే



పద్మదేవేందర్ రెడ్డి సమక్షంలో బారాస లో చేరారు. ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చీకోడ్ పిఏసిఎస్ డైరెక్టర్ విట్టల్ రెడ్డి, సాయిలు, గ్రామ వార్డు సభ్యులు యాదయ్య, చంద్రయ్య, మల్లేష్, రవీందర్, వెంకటేశం, దత్తు, తిరుపతి రెడ్డిలు ఉన్నారు.

మెదక్ బీఆర్ఎస్‌లో అసమ్మతి సెగ

సిట్టింగ్ ఎమ్మెల్యేకు టిక్కెట్ ఇవ్వడంపై అభ్యంతరం

నవతెలంగాణ-మెదక్

మెదక్ బీఆర్ఎస్‌లో అసమ్మతి సెగలు వ్యాపిస్తున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి అధిష్టానం మరోసారి టిక్కెట్ ఇవ్వడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. అధిష్టానం తమ నిర్ణయాన్ని మార్చుకోవాలని, సాధారణ కార్యకర్తకు ఎమ్మెల్యే టిక్కెట్ ను కేటాయించిన సరే కానీ పద్మకు ఇవ్వొద్దని అల్టిమేటం జారీ చేశారు. పద్మ వద్దు.. సీఎం ముద్దు అని నినాదాలు చేసిన అసమ్మతి బీఆర్ఎస్ వర్గం అధిష్టానం తమ నిర్ణయాన్ని మార్చుకోకుంటే అడుగడుగునా అడ్డుకొని పద్మ ఓటమి కోసమే పనిచేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. సోమవారం మెదక్ పట్టణంలోని ద్వారకా గార్డెన్స్ లో నియోజకవర్గ అసమ్మతి వర్గం బీఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మెదక్ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తారనుకుంటే సిద్దిపేటను మాత్రమే అభివృద్ధి చేశారని, మెదక్ పట్టణం నుంచి 18 ఇన్స్టిట్యూషన్స్ పోవడానికి కారకులు అయ్యారని తెలిపారు. ఉమ్మడి మెదక్ సంగారెడ్డిలో ఉన్నప్పుడు బాగారెడ్డి ప్రవర్తించిన విధంగానే ఇప్పుడు మంత్రి హరీష్ రావు అదే విధంగా



ప్రవర్తిస్తున్నట్లు మండిపడ్డారు. పదేళ్ల అధికారంలో ఉన్న పద్మా దేవేందర్ రెడ్డి తన ఆస్తులను అంచలంచలుగా పెంచుకున్నారని, 1000 ఎకరాల భూమి సంపాదించుకుందని ఆరోపించారు. కానీ మెదక్ మాత్రం అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్నారు. మెదక్ నియోజకవర్గంలో దాదాపు రూ. 3 కోట్ల స్కాం చేశారని ఆరోపించారు. సర్పంచులు, ఎంపిటిసిలకు ఎక్కడ గౌరవం దక్కలేదని, కనీసం వాళ్ళ పేర్లు కూడా ఎమ్మెల్యేకు తెలియవని ఆవేధన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, రాజిరెడ్డి, జివన్, రమేష్, పుట్టి రమేష్, అరుణ, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

మైనంపల్లి హనుమంతరావు దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ - మెదక్

రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు పై మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ శ్రేణులు బగ్గుమన్నారు. సోమవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు మైనంపల్లికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ స్థానిక కొత్త బస్టాండ్ వరకు మైనంపల్లి శవ యత్ర నిర్వహించారు. అనంతరం దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మెదక్ నియోజకవర్గం అన్ని రంగాల అభివృద్ధి చెందిందన్నారు. గతంలో ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్న మైనంపల్లి హనుమంతరావు అభివృద్ధి చేసింది ఏముందని ప్రశ్నించారు. స్వార్థం కోసం మైనంపల్లి మెదక్ ఎమ్మెల్యే స్థానాన్ని ఆశిస్తున్నారని ఆరోపించారు. మంత్రి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మైనంపల్లి గ్రామాల్లో



ఎలా తిరుగుతాడో చూస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు సతీష్, నవీన్, రంజిత్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, అంజాగౌడ్, కిష్టయ్య, జుబేర్, తదితరులు ఉన్నారు.

పిండ మార్పిడితో ఆవుల సంతతి అభివృద్ధి

పీవీఎన్ఆర్ పశు వైద్య విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ రామ చంద్రారెడ్డి



నవతెలంగాణ-బెజ్జంకి

పిండ మార్పిడి శాస్త్రీయ ప్రయోగం వల్ల ఆవుల సంతతి అభివృద్ధితో పాటు అధిక పాల ఉత్పత్తి పొంది ఎక్కువ నికర ఆధాయాన్ని పాడి రైతులు పొందవచ్చునని పీవీ నర్సింహా రావు పశు వైద్య విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ రామచంద్రా రెడ్డి సూచించారు. సోమవారం మండల పరిధిలోని కళ్లేపల్లిలో సహివాల్ ఆవులకు శాస్త్రీయ పిండ మార్పిడి పశువైద్యం శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ రాంచంద్రా రెడ్డి మాట్లాడుతూ దేశవాలి ఆవుల సంతతి అభివృద్ధి చేయుటకు పీవీ నర్సింహా రావు పశు వైద్య విశ్వవిద్యాలయం వారు రాష్ట్రీయ గోకుల్ మీషన్ ద్వారా పిండ మార్పిడి శాస్త్రీయ ప్రయోగం చేపట్టారని పాడి ఆవుల యాజమానులు సద్వినియోగం చేసుకుని ఆవుల సంతతి అభివృద్ధికి పాటుపడాలన్నారు. పశు వైద్య శిబిరంలో సుమారు 102 ఆవులను పరీక్షించి 14 ఆవులను ఎంపిక చేశామన్నారు. పశు వైద్యాధికారులు కీర్తన, శ్రీకాంత్ రెడ్డి, కరీంనగర్ డైరీ సిబ్బంది రాజు, సృజన్, రైతులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ-కొండపాక

మండలంలోని పలు గ్రామాల్లో మృతి చెందిన వారి కుటుంబాలను డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి సోమవారం పరామర్శించారు. ఖమ్మం పల్లి గ్రామంలో మల్లవ్వ అనే మహిళ మృతి చెందింది. కొండపాకలో జిగురు లక్ష్మి, అంకిరెడ్డిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్త శివ శంకర్ తల్లి మృతి చెందింది. వారి కుటుంబాలను పరామర్శించి రూ.10,000ల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు.